

# మహాశివరాత్రి శుభాకాంక్షలు

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

మార్చి-2022

వెల: రూ.20


తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక





ప్రముఖ కార్టూనిస్టు
**శ్రీ హరగోపాల్**
**ప్రత్యేక సంచిక**





చవకబారు వస్తువులు విలువైనవి
కావు...
విలువైన వస్తువులు చవకగా
ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

నవ్వుకు కారణం
ఆనందం!

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

మార్చి-2022

20వ సంవత్సరం

213 వ సంచిక

*Publisher& Editor-*
*Ramu.P*

*Full'Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi

*D.T.P:*
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
*Cartonist* A.V.M
VisweswaraRao
*Cartonist* JSR
K.Sundaresayya&
Satyavathi
Kavoori Srinivas
*Cartonist* Nagisetty
*Cartonist*T.R.Babu

*Creative Team*
Dayakar
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Krishna
GopalKrishna
Venkat
Ramsheshu
Sangram
Nagisetty

సంవత్సర చందా-రూ.300/-
(పోస్టల్ చార్జీలతో)

2 సంవత్సరాల చందా-రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

జీవిత చందా- రూ.5000/-లు




ముఖచిత్రం:
కృతిశెట్టి


Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.



**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.


Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...

## కథలు...


| | | |
|---|---|---|
| వాక్సిన్ | -మద్దూరి నరసింహమూర్తి | -16 |
| కట్టుడు పళ్లు | -యు.విజయశేఖర | -22 |
| ష్... | -'అభిమన్యు' | -34 |
| వడ్లగింజలో బియ్యపుగింజ | -గంగాధర్ వడ్లమన్నాటి | -40 |

**సీరియల్**

**ఇందు చందు-నవ్వులవిందు**

-కండ్లకుంట శరత్‌చంద్ర **-46**


## ప్రత్యేకం


| | |
|---|---|
| కమ్మదనం హరగోపాల్ ప్రస్థానం | -11 |
| శ్రీకమ్మదనం జగదీశ్వరాచారి స్మారక | |
| కార్టూన్ పోటీఫలితాలు | -12 |
| హరగోపాల్‌గారితో ముఖాముఖి | -28 |
| తనదాక వస్తే | -43 |
| ఫన్ టానిక్ | -44 |
| హెడ్‌లైన్స్ | -50 |

**హరహాసం-** హరగోపాల్ కార్టూన్లు

**15, 19, 20, 25, 32, 33, 36, 37, 39, 42, 45, 49**


## శీర్షికలు


| | | |
|---|---|---|
| 'పన్'చదార చిలుకలు | -శంకరనారాయణ | -8 |
| నవ్వించే రాగాలు | -ఎన్.పి.ఎస్.రావు, విట్టుబాబు | -10 |
| తర్కారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -21 |
| ఫన్‌పంచ్ | -గుండు సుదర్శన్ | -26 |
| వె(ర్రి)మాలోకం... | -పి.ప్రియాంక | -38 |


**గమనిక:**

ఈనెల హరగోపాల్‌గారి ప్రత్యేక సంచికగా ఈ సంచిక రూపొందించటం వలన రెగ్యులర్‌గా వచ్చే కార్టూన్ శీర్షికలు, ప్రోత్సాహక బహుమతులు ప్రచురించబడలేదు. అలాగే 'నెల నెలా వెన్నెల', 'మాటల్లేవు' శీర్షికలు కూడా ప్రచురించబడలేదు. గమనించగలరు.



## హాయ్...సానందంగా...



**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... హాస్యప్రియులకు సన్నిహితులకు**
**హాస్యాభివందనాలు!**

ప్రతి మనిషికి ఉండాల్సిన, వ్యక్తిత్వాన్ని పెంపొందించే, స్వంత అభిప్రాయాలు ఈ మధ్య చాలామందికి ఉండట్లేదేమోననే అనుమానం కలుగుతోంది. ఎదుటివాళ్ళ మెప్పు పొందటం కోసం వారికి నచ్చినట్లు మాట్లాడటం సాధారణమైన విషయం అయిపోయింది. స్వంత అభిప్రాయలు పక్కనపెట్టి, ఎక్కడో విన్న మాటలు, ఎవరివో అభిప్రాయలు, నలుగురితో మాట్లాడేటప్పుడు వ్యక్తీకరిస్తూ గొప్పగా మాట్లాడుతున్నామనే భ్రమలో చాలామంది ఉంటున్నారు. బాధాకరమైన విషయమేమిటంటే మేధావులుగా తమను తాము నలుగురిలో అనిపించుకోవటానికై ఇలా గొప్పగా మాట్లాడుతున్నామనుకునే ఈ 'స్వయం ప్రకటిత మేధావులు' ఎప్పటికీ నలుగురిలో మేధావులుగా గుర్తింపు పొందలేరన్నది నిజం! సొంత అభిప్రాయాలు అనేవి చాలా ముఖ్యమైన వ్యక్తిత్వ లక్షణం. చుట్టూ ఉండే తోటివారిని గమనిస్తూ... మనం ఎలా ఉండాలో విజ్ఞత ఏర్పరచుకుని మన అభిప్రాయాలనే వ్యక్తీకరించే వ్యక్తిత్వాన్ని అలవరచుకుని నలుగురిలో తల ఎత్తుకుని బ్రతుకుదాం...

✦✦✦

మన రచయితల,కార్టూనిస్టుల ప్రత్యేక సంచిక రూపకల్పనలో భాగంగా ప్రముఖ
కార్టూనిస్టు శ్రీహరగోపాల్‌గారి ప్రత్యేక సంచికగా ఈ నెల హాస్యానందం
రూపొందించటం జరిగింది. కార్టూన్ కళపట్ల ఇష్టంతో ఒకవైపు వ్యాపారం
చేస్తూనే విరివిగా కార్టూన్లు వేస్తున్న హరగోపాల్‌గారు అభినందనీయులు.
ఎప్పట్లానే ఈ ప్రత్యేక సంచికని ఆదరిస్తారని ఆశిస్తూ...
అందరూ హాయిగా... ఆనందంగా... ఆరోగ్యంగా...
ఉండాలని కోరుకుంటూ.....

Ramu.P



## రీసౌండ్

✦ **శంకరనారాయణ, హాస్యావధాని, హైదరాబాద్**

**హా**స్యదేవతా... నవ్వుదేవోభవ స్వరూపమైన హాస్యానందం పత్రికకు నమస్కారములు. మనిషి నైర్యాశ్యాన్ని తొలగించి వెలుగుల నింపేది హాస్యం! నవ్వించేవాడి కష్టాలు అన్నీ ఇన్నీ కావు. అతడు సంఘసేవా పరాయణుడు, కొవ్వొతికి మరో పేరు. అయితే అతడి సేవలకు తగినంత గుర్తింపు లభించడం లేదు. దేశంలోని జ్ఞానపీఠం గానీ, కేంద్రసాహిత్య అకాడమీ గానీ హాస్యాన్ని అందలమెక్కిస్తున్న దాఖలాలు లేవు. దీనిని బట్టి హాస్యానికి పెద్దపీట వేస్తున్న హాస్యానందం పత్రిక హాస్య కళాకారులను, హాస్య రచయితలను, కార్టూనిస్టులను ప్రోత్సహించడానికి నలుగురినీ కలుపుకుని మంచి పురస్కారాలిస్తే బాగుంటుందని నా సూచన.

✦ **ఎన్.ఆర్. కె.ఎస్.వి.మూర్తి, హైదరాబాద్**

**ఫి**బ్రవరి హాస్యానందంలో శంకర నారాయణ-'ఫన్'చదరా చిలుకలు'... సుదర్శనం గారి 'పంచ్ సమాధానాలు' పత్రికకే హైలెట్. 'కరోనా కామెడీ' భలే నవ్వు తెప్పించింది. 'నెల నెలా నవ్వుల వెన్నెల' కాసింది. బారు బలి కథలో అనేక బారులతో నవ్వించింది. కృష్ణగారి లోకం తీరు ప్రేమికుల రోజు కార్టూన్ చూసి నవ్వాపుకోలేకపోయాము.




✦ **ఎన్.హారిక, చెన్నై**

**లే**డీస్ స్పెషల్ సంచిక కోసం ఎదురు చూస్తున్నాం! కార్టూన్లు, కథలతో స్త్రీలు అందరూ ఎలా అలరించబోతున్నారోనని ఆత్రుతగా ఉంది. ఫిబ్రవరినెలలో 'హాయ్‌సానందంగా' లో సంపాదకులు ప్రేమికుల రోజు గురించి చెప్పిన మాటలు బావున్నాయి.

### గమనిక

**గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానోత్సవం**

తేదీ, సమయం: **13-03-2022, 5గంటలకు**

వేదిక: **బాలత్సోవ భవన్, రాఘవయ్యపార్క్ ఎదురుగా, బందరు రోడ్డు, విజయవాడ.**

కార్టూనిస్టులు, కార్టూనిష్టులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాం!

### శ్రీ గుదిబండి వెంకట రెడ్డిగారు నిర్వహించిన కార్టూన్ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానోత్సవ సభ

**20-03-2022, ఆదివారం ఉదయం10గంటలకు**
**శ్రీ కె.వి.రమణ గారి క్యాంపు కార్యాలయంలో**
**ఎ.సి.గార్డ్స్, ఇన్‌కం టాక్స్ టవర్ దగ్గర,**
**మసాబ్‌టాంక్, హైదరాబాద్‌లో**
**జరుగును.**

**బహుమతి గ్రహీతలు:**

**గోపాలకృష్ణ ✦ ఎమ్.ఎ రవూఫ్ ✦ గాంధీ ✦ నాగిశెట్టి, అరుణ్ ✦ కాశ్యప్ ✦ శ్రీకర్**

### హాస్యానందం పురస్కారం



కళాకారులను, కార్టూనిస్టులను ప్రోత్సాహిస్తున్న
**శ్రీ గుదిబండి వెంకటరెడ్డి గారికి**
మా శ్రేయోభిలాషి
**డాక్టర్ కె.వి.రమణగారి సమక్షంలో**
**హాస్యానందం**
**కృతజ్ఞతా పూర్వకంగా సత్కరిస్తోంది.**

### పుస్తకావిష్కరణ

**కథా సరదా**

ఓ నలభైరెండు సరదా కథలు 'రాంపా' శైలి హాస్యాలు... రచయిత, కవి, కార్టూనిస్టు, గాయకుడు శ్రీ రాంపా గారి ఈ కథల పుస్తకం డా॥ కె.వి.రమణగారి చేతుల మీదుగా ఆవిష్కరణ జరుగుతుంది.



## వచ్చే సంచికే
## అంటే...
## ఎప్రిల్ హాస్యానందం
## లేడీస్ స్పెషల్

రెగ్యులర్ శీర్షికలు ఈ సంచికలో ప్రచురించబడవు గమనించగలరు



# ముళ్లపూడి
# సింగిల్ పేజీ హాస్యకథల పోటీ



ప్రఖ్యాత రచయిత ముళ్లపూడి వెంకటరమణగారి పుట్టిన్రోజు
జూన్,28 సందర్భంగా సింగిల్ పేజీ హాస్య కథల పోటీ హాస్యానందం నిర్వహిస్తోంది.
శ్రీ ఏ.వి.కృష్ణమూర్తి, సికింద్రాబాదు గారు సమర్పిస్తున్న ఈ పోటీలో
అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం!

## పది కథలకు వెయ్యి రూపాయలు చొప్పున పది బహుమతులు

✦ మీ కథలు రాత ప్రతిలో రెండు పేజీలకు మించకూడదు ✦ తెలుగుతనం ఉట్టిపడేలా కథలు ఉండాలి ✦ కొసమెరుపుకి ప్రాధాన్యం!

కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ ఏప్రిల్ 20,2022.


కథలు ఈ మెయిల్‌కి పంపండి- hasyanandampoteelu@gmail.com



# 'పన్'చదార చిలుకలు

'హాస్యబ్రహ్మ' డా॥ శంకరనారాయణ


*Cartoons: Ramseshu*



మనుషులు ధనాంతర్గాములు!



కాపీలు కొట్టడం'స్లిప్' టెస్టే!



చేపలు జలవర్ధక ఆహారం!



'ఉభయ' భ్రష్టత్వం 'దో'పిడీ ఫలితం!



'వెర్రిగొడ్డు' అని తిట్టినా వెరీగుడ్ అనుకునేవాడు గొప్పవాడు!




'సండే' ఉంటుందిగానీ... 'డాటర్ డే' ఎందుకు ఉండదని కొందరు మహిళా తీవ్రవాదుల ప్రశ్న!



పేదవాళ్ళకు 'దినదిన' గండం!
పెద్దవాళ్ళకు 'ధన ధన' గండం!!

ఎంత తిన్నా అరిగే సమస్య లేనిది డబ్బే!



సరదా సరదా సిగరెట్టు
అది ఊపిరితిత్తుల తగలెట్టు!



'మంట'పంలో హిందువుల పెళ్ళి 'అగ్ని' సాక్షిగా జరుగుతుంది.

హాస్యానందం సౌజన్యంతో





## కామెడీ కథ, కవిత, కార్టూన్ల పోటీలు

కార్టూనిస్ట్ **డా॥ భువన్**, వారి కుమారుడు **చి॥నూక హర్ష చైతన్య వివాహం చి॥సౌ॥ శ్రావ్యతో** త్వరలో జరగబోతున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, వారి వివాహ ఘట్టానికి గుర్తుగా 'హాస్యానందం'తో కలసి అమితానందంతో **'ప్రేమ-పెళ్ళి-భార్యాభర్తలు'** అనే మూడు విభిన్నాంశాలపై **మూడు ప్రత్యేక పోటీలు** నిర్వహిస్తున్నారు. కవులూ, కార్టూనిస్టులూ, కథా రచయితలూ 'ప్రేమకు జిందాబాద్' అంటారో... 'పెళ్లా మజాకా' అంటారో... 'భార్యాభర్తల బంధం జన్మజన్మల జీడిపాకం సంబంధం' అంటారో - అది వారి యిష్టం. ఆ చెప్పేది మాత్రం నలుగురినీ నవ్వించేదిగా, హాయిగా, ఆహ్లాదంగా ఉంటే చాలు. బహుమతిని స్వంతం చేసుకోవచ్చు!

### కవితల పోటీ — అంశం: ప్రేమ

పూర్తి హాస్యం, వ్యంగ్యంతో కూడిన కవితలు మాత్రమే అర్హమైనవి. ఎట్టి పరిస్థితులలోనూ కవిత 30 లైన్లు దాటకూడదు

| | |
|---|---|
| ప్రథమ బహుమతి | -రూ. 2,000 |
| ద్వితీయ బహుమతి | -రూ. 1,000 |
| ప్రత్యేక బహుమతులు (5) | -రూ. 500 |



### కార్టూన్ల పోటీ — అంశం: పెళ్ళి

కాప్షన్‌లెస్ లేదా సింగిల్ కాప్షన్ కార్టూన్లకు మాత్రమే ప్రాధాన్యం. కార్టూన్ కచ్చితంగా నవ్వించేదిగా ఉండాలి!

| | |
|---|---|
| ప్రథమ బహుమతి | -రూ. 2,000 |
| ద్వితీయ బహుమతి | -రూ. 1,000 |
| ప్రత్యేక బహుమతులు (5) | -రూ. 500 |

**ఆఖరు తేది 5.3.2022**

### కథల పోటీ — అంశం: భార్యాభర్తలు

కథ పూర్తిగా హాస్యభరితంగా ఉండాలి.
వ్రాతలో రెండు పేజీలకు దాటకుండా ఉండాలి.

| | |
|---|---|
| ప్రథమ బహుమతి | -రూ. 2,000 |
| ద్వితీయ బహుమతి | -రూ. 1,000 |
| ప్రత్యేక బహుమతులు (5) | -రూ. 500 |

**మీ ఎంట్రీలు 'ఇ మెయిల్' కి పంపవలెను**

- ఏ పోటీకి ఏ 'అంశం' ఇచ్చామో... దానికి అందరూ కట్టుబడి ఉంటే మంచిది. అంశం మారితే బహుమతి చేజారుతుందనే విషయం మీకు తెలియనిది కాదు.
- పోటీలలో పాల్గొనే వాళ్ళందరూ తమ పాస్‌పోర్టు సైజు ఫోటో, ఐదు లైన్ల బయోడేటా, చిరునామా, ఫోన్ నెంబరు, బ్యాంక్ ఎకౌంట్ వివరాలు లేదా ఫోన్ పే నెంబరు తప్పనిసరిగా సమర్పించాలి.
- బహుమతి పొందిన కథలూ, కార్టూన్లు, కవితలతో హాస్యానందం మాసపత్రిక ప్రత్యేక అనుబంధ సంచిక (సప్లిమెంట్) వెలువడుతుంది. సాధారణ ప్రచురణకు ఎంపికైన రచనలు కొన్నింటికి సైతం ఈ అనుబంధంలో చోటు దక్కే అవకాశముంది.
- ప్రత్యేక సందర్భం కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తోన్న ఈ పోటీలలో విరివిగా పాల్గొని, ప్రత్యేకంగా రాసిన మీ మీ కవితలతో కవులూ, కార్టూన్లతో కార్టూనిస్టులూ, కామెడీ కథలతో కథకులూ, ప్రత్యేకంగా గడువు తేదీలోగా ఈ మెయిల్ కి పంపిస్తారనీ, మిమ్మల్ని ప్రత్యేకంగా కోరుతున్నాం.

**email:bhuvanawards@gmail.com**

# నవ్వించే రాగాలు

బ్రహ్మోత్సవం చిత్రంలోని
'బాల త్రిపుర మణి' పాటకి పేరడీ..

**-ఎన్.పి.ఎస్.రావు, న్యూజిలాండ్**



**భార్యా** త్రిపురమణి పెట్టే పట్టుకుని అలా ఎలా వచ్చింది?
పుట్టింట్నించి మరి చెప్పా పెట్టకుండా వెనక్కెందుకొచ్చింది
తానో ఉడుం పట్టు నా పళ్ళూడ గొట్టు అయినా పెళ్ళే కుదిరింది

ఇక్కడో అక్కడో దాచి చచ్చేది బాటిల్సేగా ...
పొద్దుటే ఓ యుద్ధమే చేసెయ్యదా అవి చూస్తే..
తిక్కలో ఉన్నాదనే తెలిసిందిలే దాన్ని గమనిస్తే..
సూటిగా బహు సూటిగా అడిగిందిగా బ్రాండేదో
నసుగుతూ చెప్పానులే నేకొన్నదిక ఏ బ్రాండో..
**అలలే.. అలలే...అల...**

**చరణం:** ఏ మాత్రము మొహమాటమూ ఇకలేదు నాయనా
ఆ ఊపులో ఇక చూడదే లేదే తనా మనా
నా గుట్టు తెలియదా... తెలుసులే...
నిలదీసడగదా... గొడవలే...
బతిమాలాపినా.. ఆగదే... పైగా గిన్నే చెంబూ విసిరేనే
ఏదో కంపరం కలిగినా...దానికి కారణం తెలుసునా?
ఓ భూతమైనా అంతగా భయపెట్టలేదు నన్నిట్టా..
**అలలే... అలలే...అల...**

**చరణం:** నను తిట్టినా ప్రతి తిట్టునూ పడాలనుందిగా
పొరపాటుగా గొణుక్కున్నదీ విన్నట్టు ఉందిగా..
లెక్కకు అందనీ దెబ్బలూ..గమ్మత్తైన ఈ తీపులూ..
ఆపదు ఎందుకో కొట్టుడూ... తనతో చెప్పెయ్యనా దీనంగా?
దిక్కులు దాటె నా అరుపులూ..ఎవరిక చెప్పినా తగ్గదికా
సన్యాసమే కనుగొన్నదే నీలాంటి దాన్ని చూశాక..

# టీ శతకం

**-విట్టుబాబు**

ఎన్నియొ వర్తక సంఘము
లెన్నియొ పేరులను బెట్టి యెన్నియొ రీతుల్
మిన్నగు నీ చెలులఁ గలిపి
యెన్నుకొనగ నమ్మబోరె యెత్తులహో 'టీ'. **32**

మరగించి నీ కషాయము
కరగించుచు పంచదార కడిగొనునపుడున్
నెర నిమ్మకాయ పిండిన
సరిరాదిక తోషమునకు స్వర్గమ్మె 'టీ'. **33**

బడికిం బోయెడి పిల్లలు
నిడమందురు గొడవఁ బెట్టి! యిక్కట్టులివే!
చెడగొడితివి మనములనే
పడదిక చద్దన్నమనినఁ బద్దతియా 'టీ'. **34**

పలుదోమినఁ బరగడుపున
తలి యిచ్చును బ్రేమమీరఁ దనయుకు నిన్నే
చెలి ప్రియసతి యిత్తుననున్
దొలిగా తిని మిగులు నంట్లు తోమిననే 'టీ'. **35**

గాడిద చాకిరి సేసియు
వేడిగ నే రూపముననను విసుగునఁ గొనినన్
వాడిగఁ జెండాడెదవే
వీడగ నే వేదననిక, విక్రమతన్ 'టీ'. **36**

నింగొనిన వారు సురులగు
నింగరమునఁ బట్టువారు నేర్పరులగునే
నింగోరని నరులు మిగులు
సంగోరుగ, పూర్ణులగు టసాధ్యములే 'టీ'. **37**

తెలవారినఁ బడక దిగక
నలివేణియు నిచ్చు నిన్నునాత్రత జేతన్
బలుదోమక త్రాగునపుడుఁ
జెలరేగును పాచికంపు ఛీ! యనవా 'టీ'. **38**

తూరుపున నెఱ్ఱ వానిగ
నా రంగుల ఱేడు రాగ నద్భుతమగు నిన్
జేరం గను మానసముం
గోరగనే దివినిఁ దేల్చు కోమలివే 'టీ'. **39**

# కమ్మదనం హరగోపాల్ ప్రస్థానం



**హ**రగోపాల్... కార్టూన్‌రంగంలో సుపరిచితమైన పేరు.

పుట్టింది... పెరిగింది... చదువు, వ్యాపారం అన్నీ హైదరాబాద్ లోనే! చిన్నప్పట్నుంచి ఆర్ట్ పట్ల ఆసక్తికనబర్చేవారు.

తల్లి రాధాబాయి, తండ్రి జగదీశ్వరాచారిగార్ల ప్రోత్సాహంతో చిత్రలేఖనంపై ఆసక్తిని పెంచుకుని, పెన్సిల్‌తో చిన్న చిన్న టైటిల్స్ గీస్తూ బొమ్మలు ప్రాక్టీస్ చేసుకుంటూ... పత్రికలు, నవలలు ఎక్కువగా చదివే అలవాటు ఉన్న హరగోపాల్‌గారు కార్టూన్లను గమనిస్తూ కార్టూన్ల పట్ల ఇష్టం పెంచుకున్నారు.


పదవ తరగతి అయిపోగానే విరివిగా కార్టూన్లు వేయటం మొదలెట్టారు.

కార్టూన్లు గీస్తూ, వివిధ పత్రికలకు పంపి, ప్రచురణకోసం ఎదురు చూస్తూ... అవి పబ్లిష్ కాకపోయినా నిరుత్సాహ పడకుండా చేస్తున్న ప్రయత్న ప్రయాణంలో ఆంధ్రభూమి పత్రికలో ఆర్టిస్టుగా పనిచేస్తున్న శ్రీఉత్తమ్‌గారు పరిచయమయ్యారు. టెక్నికల్‌గా ఎన్నో సూచనలిచ్చారు. ఆయన గీసిన పెయింటింగ్స్, కార్టూన్లు ఇచ్చి, చూపించి ఒక మంచి కార్టూనిస్టుకుండే లక్షణాలను వివరించి ఎంతగానో ప్రోత్సహించారు.

ఆ స్ఫూర్తితో వేసిన కొన్ని కార్టూన్‌లోంచి ఒక కార్టూన్ ఆంధ్రభూమి మాసపత్రికలో మొట్టమొదటిసారి అచ్చయింది.

అక్కడినుంచి ఆంధ్రభూమి ఎడిటర్ శ్రీ కనకాంబరరాజుగారు ఎంతగానో ప్రోత్సాహించి ఒక కార్టూనిస్టుగా స్థిరపడటానికి చాలా చేయూతనిచ్చారు. కానీ చదువు, ఉద్యోగం బిజీ వలన ఎక్కువగా కార్టూన్లపై ధ్యాస పెట్టలేక పోయారు. తీరిక దొరికినప్పుడల్లా అడపాదడపా గీస్తుండేవారు.

కొంతకాలం తరువాత శ్రీజయదేవ్‌గారు, శ్రీ పుక్కళ్ళ రామకృష్ణగారు ప్రారంభించిన తెలుగు కార్టూనిస్టు డైరెక్టరీతో తిరిగి గీయాలి, ఇంకా గీయాలి, బాగా గీయాలి అన్న ఉత్సాహం రెట్టింపయింది. అందరి కార్టూనిస్టులతో ఇంటరాక్షన్ పెంచుకున్నారు. ఆంధ్రభూమి, నవ్య, స్వాతిలలో చాలా కార్టూన్లు అచ్చయ్యాయి.



భార్య,పిల్లలతో శ్రీహరగోపాల్

'హాస్యానందం ప్రతి ఏడాది జరిపే 'తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం' పండగ వలన నేను కార్టూన్లు ఎక్కువగా గీయడానికి అవకాశం వచ్చింది. 'హాస్యానందం' వల్ల ఎంతోమంది కొత్త కొత్త కార్టూనిస్టులకు అవకాశం వచ్చి నిలబడ్డారు-పాత కార్టూనిస్టులు ఇంకా ఇంకా మంచిగా గీస్తూ వారి వారి టాలెంట్‌ని ఇంప్రూవ్ చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా శ్రీపి.రాముగారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.' అని అంటారాయన.

ఇక హరగోపాల్‌గారు గీసిన 'తలకాయల' కార్టూన్లు ఆయనకి మంచి గుర్తింపునిచ్చింది. అందరి సలహాలు, సూచనలు పాటిస్తూ కార్టూనింగ్ కళలో కృషి చేస్తున్న ఈయన మంచి మంచి కార్టూన్లు, బొమ్మలు నీట్‌గా వేస్తూ, అందరి మన్ననలు పొందుతూ...ముందుకు సాగుతున్నారు.

'డక్కన్ క్రానికల్ కార్టూనిస్ట్ శ్రీ సుభానిగారి కార్టూన్‌లోని లైనింగ్ నాకు చాలా ఇష్టం. వారి కార్టూన్లు చూసి చాలా నేర్చుకున్నాను. వారికి, కార్టూన్స్ కలరింగ్ చేయడానికి నాకు సూచనలిచ్చిన ఆర్టిస్ట్ కరుణాకర్ గారికి, నా అభిమాన ప్రఖ్యాత నవలా రచయిత-శ్రీయండమూరి గారు నా కార్టూన్స్ కొన్ని ఆయన రచించిన 'లోయలోంచి శిఖరానికి' పుస్తకంలో ప్రచురించి, నాకు రెట్టింపు ఉత్సాహాన్నిచ్చారు. వీరందరికీ నా కృతజ్ఞతలు.' అని తన కృతజ్ఞతని తెలుపుతారు హరగోపాల్‌గారు.

తన ఈ వ్యాపాకానికి ప్రోత్సహిస్తున్న భార్య వాణిశ్రీ, ఇద్దరు పిల్లలు- డా॥సాహితి, విశ్వచైతన్యలకు అభినందనలు.

హరగోపాల్‌గారు ముమ్ముందు మంచి కార్టూన్లు గీస్తూ... కొత్తవారికి స్ఫూర్తిదాయకమవ్వాలని హాస్యానందం ఆశీస్తోంది.



# శ్రీ కమ్మదనం జగదీశ్వరాచారి స్మారక కార్టూన్ పోటీ

## ఫలితాలు

### న్యాయనిర్ణేత మాట



ప్రముఖ కార్టూనిస్టు, హర గోపాల్, తమ తండ్రిగారి జ్ఞాప కార్థం తెలుగు కార్టూన్ కళని ప్రోత్సహించే నిమిత్తంగా ఈ కార్టూన్ పోటీ నిర్వహించినం దుకు, వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈ పోటీలో తెలుగు కార్టూనిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రకరకాలైన సబ్జెక్టులెన్నుకుని తమ సృజనాత్మకత వైవిధ్యాన్ని ప్రదర్శించి పోటీని విజయవంతం గావించారు.

పోటీదారుల్లో తొంభై శాతం కార్టూన్ రంగంలో నిష్ణాతులు, పాఠకలోకానికి, నాలుగైదు దశాబ్దాలుగా, ఆహ్లాదాన్ని ఆనందాన్ని పంచిపెడుతున్నారు. అనేక పోటీల్లో పాల్గొని బహుమతులు గెలిచి తమ వ్యాసాంగానికి మెరుగులు దిద్దుతూ ముందుకు సాగుతున్నారు.

తక్కిన పది శాతం కార్టూనిస్టులు, ఇప్పుడిప్పుడే రంగప్రవేశం చేసి తెలుగు కార్టూన్ చిత్రకళని అధ్యయనం చేయబూనుకున్నారు. వారిని, తోటి కార్టూనిస్టు మిత్రులూ, పత్రికా సంపాదకులూ భుజం తట్టి తమవెంట నడిపించాల్సిన భాధ్యత ఎంతైనా అవసరం. ఆ దిశగా, ఈ పోటీలో పాల్గొన్న నూతన కార్టూనిస్ట్‌ల ఎంట్రీలకి ప్రాధాన్యత ఇవ్వదలిచి బహుమతులకు ఎంపికచేశాను.

కార్టూనిస్ట్ మిత్రులూ, ఈ పోటీకి అద్భుతమైన వేదికనమర్చి ఎంతో సమర్థవంతంగా హాస్యానందం పత్రికను నడిపిస్తున్న సంపాదకులు రామూగార్లు, నాతో ఏకీభవిస్తారని ఆశిస్తాను.

పోటీ విజేతలకి నా సలహా- కార్టూన్ చిత్ర రచన, వ్యాఖ్య రచన, అంత సులభంగా అబ్బే విద్య కాదు. నిరంతర కృషి, పరిశీలన చాలా ముఖ్యం అని తెలుసుకోగోరుతాను.

తెలుగు కార్టూన్ వర్థిల్లుగాక!

**-కార్టూనిస్ట్ జయదేవ్, చెన్నై**


ప్రముఖ కార్టూనిస్టు శ్రీహరగోపాల్‌గారు తమ తండ్రి స్వర్గీయ **శ్రీకమ్మదనం జగదీశ్వరాచారిగారి జ్ఞాపకార్థం** హాస్యానందం సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్టూన్ పోటీకి అనూహ్య స్పందన లభించింది. పాల్గొన్న కార్టూనిస్టులందరికీ అభినందనలు. బహుమతి పొందిన కార్టూనిస్టులకు శుభాకాంక్షలు తెలిపే ముందు తోటి కార్టూనిస్టుల కోసం ఈ పోటీని నిర్వహించిన శ్రీహరగోపాల్‌గారికి కార్టూనిస్టు మిత్రుల పరపున కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు హాస్యానందం తెలుపుతోంది.

**ఈ పోటీకి న్యాయనిర్ణేతగా వ్యవహరించిన ప్రఖ్యాత కార్టూనిస్టు శ్రీ జయదేవ్ గారికి కృతజ్ఞతలు.**


**ఈ పోటీలో గెలుపొందిన కార్టూనిస్టులకు మే,20 తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం సభలో బహుమతి ప్రదానం జరుగుతుంది.**

అందరికీ మరోసారి అభినందనలు. **-రాము.పి, ఎడిటర్**

## మొదటి బహుమతి -రూ.5,000/-లు పొందిన కార్టూన్




## రెండవ బహుమతి -రూ.3,000/-లు పొందిన కార్టూన్





మూడవ బహుమతి - రూ. 2,000/-లు పొందిన కార్టూన్



## ప్రత్యేక బహుమతులు పొందిన కార్టూన్లు ఒకో కార్టూన్‌కి-రూ.500/-లు
















## ప్రత్యేక బహుమతులు పొందిన కార్టూన్లు ఒకో కార్టూన్‌కి-రూ.500/-లు



















# హర హాసం



..వేరే కాపురం పెడదామంటే కుదర్దంటాడు
జీతం తెచ్చి నాకే ఇవ్వండీ అంటే ఇవ్వాలేనంటాడు
ఇన్ని అభిప్రాయ బేదాలున్న వాడితో ఎలాగే
కాపురం చేసేది.. అందుకే విడాకులు
తీసుకుందా మనుకుంటున్నా...
..హరగోపాల్...


నెల్రోజుల్లో వేరే కాపురానికి నేనొకే
అన్నాకే... ఆవిడ నాతో పెళ్ళికొప్పుకుంది
RAJU
WEDS
VANI
..హరగోపాల్...


మీరు మీ సెక్రెటరీతో ఎక్కువ
చనువుగా వుండకండి బాస్..
చూడండి వాళ్లబ్బాయిని మీతో
ఆడుకొమ్మని మీ రూంకి పంపింది...
..హరగోపాల్...


నీతో బాటు ఆ రాజూని ప్రేమిస్తున్నా
ఎవరికి ముందు వీసా వచ్చి నన్ను అమెరికా
తీసికెల్తారో వాడినే పెళ్లి చేసుకుంటా...
..హరగోపాల్...


..బాబూ దారి తప్పి పోయా...
అడవిలో కెలా వెళ్లాలో
కొస్త చెబుతావా...
..హరగోపాల్...


..మీ ఇంట్లో ఏదో దొంగతనం జరిగినట్టుంది..
వెళ్లి కొస్త చూసుకోండి అంటే...
..హరగోపాల్...

# వాక్సిన్



మద్దూరి నరసింహమూర్తి- 9164543253

**"ఇంకా ఎన్నాళ్లండీ ఈ ముసుగులూ, గుద్దులాటలూ..." భవాని ప్రశ్నించింది భర్త కామేశాన్ని.**

**"ముసుగులు అంటే అర్థమవుతూంది.... కానీ, గుద్దులాట లంటావేమీటే..."**

**"ఏదో అన్నానుగానీ, మొహానికి ఈ ముసుగులతో పక్కింటి పార్వతితో మాట్లాడుతున్నానో... వెనకటింటి వెంకటలక్ష్మితో మాట్లాడుతున్నానో తెలియడమే లేదు... ఐనా నా ప్రశ్న దేని గురించో తెలిసి కూడా అసలు విషయం దాటవేస్తారేం?"**

"ఎన్నాళ్ళో లేదు! వచ్చే నెల, అదే జనవరి 16 తేదీ నుంచి ఈ కరోనాకి వాక్సిన్ ఇవ్వడం ఆరంభిస్తామని... మోదీగారు ఈ రోజు తెలియచేసారు!"

"అలాగా! అయితే, మనం 17 తేదీనే వేయించేసుకొని ఈ ముసుగుల మూటని ఓ మూల పడేద్దాం!"

"ఆసుపత్రులలో పనిచేస్తున్న వైద్యులకి, నర్సులకి, ఇతర పనివారికి మాత్రమే, ప్రస్తుతానికి తొలిసారిగా వాక్సిన్ వేస్తారు."

"మరి మనకో?!"

"తరువాత తెలియచేస్తారట!"

"ఇదేం మెలికండీ?... అందరికి ఒకేసారి ఇస్తే పోలా?"

"నీకున్న తెలివితేటలు వాళ్లకి ఉండొద్దూ! అయినా, ఈ రోజు ఇంత ముద్ద పెడతావా మింగడానికి... అప్పుడే పన్నెండయింది. ఆకలితో డొక్క మాడిపోతోంది!"

"మనకి ఇప్పుడున్న పనే అది. పది నిమిషాలలో వడ్డిస్తాను. వీధి తలుపు వేసి రండి!"

అక్కడ ఒక్క కంచమే ఉండడం చూసి, కామేశం–

"నువ్వు కూడా నాతో కలిసి తినేస్తే అయిపోయేది కదా?"

"ఫరవాలేదులెండి! మీరు పెరుగు అన్నంలోకి వస్తే, నేను వడ్డించు కుంటాను!"

"సరే.... నీ ఇష్టం! నీకెంత తోస్తే అంతే. నా మాట ఎప్పుడేనా విన్నావా ఏమిటి?"

"ఇద్దరూ ఒకే మాట మీద ఉండాలని మీరే కదా చెప్పింది... అందుకే, ఇద్దరం నా మాట మీద ఉంటున్నాం... ఇవాళ కొత్తా, ఏమిటి?" అంటూ భవాని కామేశానికి అన్నీ వడ్డించింది.

కామేశానికి అన్నం మీద నెయ్యి వేస్తూ, భవాని– "ఇలాంటి ఆలోచనలు మోదీగారికే వస్తాయా లేక ఏ వెధవలేనా ఇలాంటి సలహాలు ఇచ్చి పుణ్యం మూట కట్టుకుంటున్నారా?"

కామేశం ఏదో చెప్పబోతుంటే... మళ్ళా భవాని–

"వాక్సిన్‌కే లేని తొందర మీకెందుకు? నోట్లో ఉన్న ముద్ద మింగి, తాపీగా మాట్లాడండి. తొందరలేదు!"

కామేశం పెరుగు అన్నం కూడా తిని చేయి కడుక్కొని, భోజనం చేస్తున్న భవానీ ఎదురుగుండా కూర్చొని–

"మోదీగారు ఏ పని చేసినా... ఆ పనికి సంబంధించిన వారితో సంప్రదించి, క్షుణ్ణంగా చర్చించి, ఒక నిర్ణయం తీసుకుంటారు. తెలుసా?!"


"అలా చెప్పండి!... ఈ వెధవ ఆలోచనలు ఆయనకు వచ్చినవి కావన్నమాట... ఆయన చుట్టూ ఉన్న తలమాసిన వెధవలు ఇచ్చిన సలహాలన్నమాట!...మనకి ఎదురు చూపులు, ఈ ముసుగులూ... ఇంకా కొన్నాళ్ళు తప్పవన్న మాట!"

✦✦✦

పెద్ద పండగ వచ్చి వెళ్ళింది...

కానీ పండగలాగే లేదు.

ప్రతీ పెద్ద పండగకి వచ్చే పిల్లల సందడి లేదు... వాళ్ళెవరూ రాకపోవడంతో, మరో పదిహేను రోజులకి ఉదయమే కాఫీ తాగుతూ కామేశం భవానిని పిలిచి–




"ఇగో... వచ్చే ఫిబ్రవరి 13 నించి మలి విడత వాక్సిన్ ఆరంభం అవుతుందట... ఈ రోజు వార్తలలో చెప్పేరు. పేపర్ వస్తే వివరాలు తెలుస్తాయి!"

"మీ మాట మీ నోట్లోనే ఉంది. పేపర్ అబ్బాయి పేపర్ ఇప్పుడే ఇచ్చి వెళ్ళాడు!" అని వీధి గుమ్మం దగ్గర పడిఉన్న పేపర్ తీసుకొచ్చి కామేశానికి ఇచ్చింది, భవాని.

"ఈ సారి పోలీస్‌శాఖ, అగ్నిమాపకదళం మరియు రక్షణశాఖ వారికి వాక్సిన్ ఇస్తారట!"

"మరి మనకో!?"

"ప్రస్తుతానికి ఇంతే!"




"మళ్ళా మోదీగారికి... ఏ తలమాసిన వెధవో ఇలాంటి సలహా ఇచ్చి ఉంటాడు. ఏం చేస్తాం చేసుకున్నవాడికి చేసుకున్నంత అన్నారుగా. మీ మొహానికి ఆ ముసుగు తగిలించుకొని బజారుకి పోయి కూరగాయలు తెండి. జాగ్రత్తగా వెళ్లి అటూ ఇటూ తిరగకుండా వేగిరం ఇంటికి రండి. మళ్ళా మరచిపోతానేమో చెప్పడం, రాగానే ముక్కులోకి దండిగా ఆవిరి పీల్చడం మరచిపోకండి. ఆ వాక్సిన్ ఇచ్చేవరకు మన జాగ్రత్తలో మనం ఉండాలి కదా!!"

"నాకు తెలుసులే. ఆ పర్సు ఇలా తే!"

"అగో! అన్నీ తెలుసంటారు... మళ్ళా పర్సు ఇమ్మంటారేమిటి?... వాచీ, బెల్ట్, పర్సు ఇలాంటివి ఒంటి మీద ఉండకూడదన్నారని మీరే చెప్పి... మరచిపోతారేమిటండీ?"

"అవునవును!... మరచిపోయాను! డబ్బు జేబులో పెట్టుకొని వెళతానులే!"

"అగో మళ్ళా!... డబ్బులు లేవు గిబ్బులు లేవు. మొబైల్ తీసుకొని వెళ్లి, దాని ద్వారా ఎవరెవరికి ఇవ్వవలసిన డబ్బులు ఇచ్చి కావలసినవన్నీ కొనుక్కొనిరండి!"

✦✦✦

మరో పది రోజులకి ఉదయమే కాఫీ తాగుతూ కామేశం భవానిని పిలిచి–

"ఇగో! వచ్చే మార్చి ఒకటో తేదీ నించి మరో విడత వాక్సిన్ ఆరంభం అవుతుందట! ఈ రోజు వార్తలలో చెప్పేరు... పేపర్ వస్తే వివరాలు తెలుస్తాయి!"

"ఉండండి! ముందు రెండుసార్లు పేపర్ మొదటిగా మీరు చూడడం వలన కాబోలు, మనకి వాక్సిన్ రాలేదు. ఈ సారి పేపర్ నేను చూసి చెప్తాను!"

"ఈసారి కూడా మరో ఫిట్టింగ్ పెట్టారం డోయ్! నాకు ఒళ్ళు మండిపోతోంది. మీరే చదువుకోండి!" అని...

ఆ పేపర్ని కామేశం ఒళ్ళో గిరవాటేసి, భవాని చరచరా వంటింట్లోకి వెళ్ళిపోయింది.

'అలా అందేంటి చెప్మా' అనుకుంటూ పేపర్ చదివిన కామేశం–

"ఈ పేపర్లో సాధారణ జనంలో అరవై ఏళ్ళు పైబడినవారికి, అంతేకాక, కొన్ని జబ్బులతో ఉన్నవాళ్ళకి 45 ఏళ్ళు దాటితే చాలు, వాక్సిన్ వేస్తారు అని ఉందికదా! అలాంటిది ఈసారి కూడా ఫిట్టింగ్ పెట్టారంటావేంటి?" అన్నాడు భవానితో.

"అదే నేను చెప్పేది. ఈ వయసు గోల, ఆ జబ్బుల గోల ఏమిటి చెప్పండి?"

"దాంతో మనకేమిటి? నాకు 69. నీకు ఆధార్ కార్డు ప్రకారం 62. అసలు లెక్క ఇంకో మూడేళ్లు ఎక్కువే కదా!... మరి నీకు సమస్యేమిటి?"

"అంటే నేనో ముసిలిదానినని నలుగురికీ తెలియాలనా మీ ఉద్దేశ్యమా?"


"అసలు వయసు నీకు 65 ఐనా 62 ఉంది కదా ఆధార్ కార్డులో!"

"అప్పుడు కూడా నేనొక ముసిలిదానిననే అంటారు కదా అందరూ!"

"నీకు వాక్సిన్ వేసిన తరువాత... వాక్సిన్ వేసే వాళ్లెవరో నువ్వెవరో... నిన్ను గుర్తు పెట్టుకొని అక్కడకి వచ్చేవారందరికీ... నీ వయసు గురించి చెప్పేటంత సమయం, తీరిక వాళ్లకి లేవు. అనవసరమైన ఆలోచనలు మానుకో!" అని సలహా ఇచ్చేడు కామేశం భవానికి.

"మీకేంపోయింది... వాక్సిన్ వేసుకొచ్చిన విషయం ఇక్కడ అందరికి తెలిస్తే... నన్నే ముసిలిదాన్నిగా చూడరూ?"

"అయితే ఓ పని చేద్దాం! నీకెలాగా చక్కర వ్యాధి ఉంది కదా!... మనకి పరిచయమున్న గవర్నమెంట్ డాక్టర్ దగ్గర అలా ఒక సర్టిఫికెట్ పట్టుకొస్తాను. అందులో నీ వయసు 62 బదులు 52 అని రాయించి, ఆ వాక్సినేషన్ వేసే వాళ్ళ దగ్గర నేనెలాగో కథ నడిపిస్తాను సరా!... ఎవరు నీకడిగినా నీ వయసు 52 అని చెప్పుకో. ఎవరికైనా అనుమానం వస్తే డాక్టర్ గారి సర్టిఫికెట్ చూపించు!"




"అలాంటప్పుడు నన్నొక రోగిష్ఠి దానిగా చూడరండీ అందరూ!?"

"చూడు భవాని!... ఎవరో ఏదో అనుకుంటారని మనం వాక్సిన్ వేయించుకోవడం మానలేం కదా! నా మాట విని ఈ అనవసర ఆలోచనలు మానుకొని మార్చి ఒకటో తేదీ తరువాత, మన వీలు చూసుకొని వెళ్లి వాక్సిన్ వేయించుకుందాం! సరేనా?'

"మీరు వేయించుకుంటే వేయించుకోండి. వాక్సిన్ వేయించుకొని ముసిలిదానిగా లేదా రోగిష్టిదానిగా... ముద్ర వేయించుకోవడమంటే, నాకు మహా చెడ్డ చిరాకు... నేను మాత్రం రాను కాక రాను...."

కామేశం నవ్వుతూ–

"అంటే, నేను ముసిలివాడినని అందరూ అనుకున్నా ఫరవాలేదంటావు!"

"మీ మగవారి సంగతి వేరు. ఐనా మీకు తెలీదా 'ఆడదాని వయసు అడగకూడదు' అని. ఈ సంగతి ఇంతటితో వదిలేయండి. నన్నడిగేతే, మీరు కూడా ఇప్పుడు మానీండి. ఇటువంటి లింకులు లేనప్పుడే... మనం ఇద్దరం కలిసి వెళ్లి ఆ వాక్సిన్ వేయించుకోవచ్చు!"

ఆదేశం లాంటి సలహా ఇచ్చిన భార్యని అసంతృప్తిపరచలేక, కామేశం కూడా ప్రస్తుతానికి వాక్సిన్ వేయించుకొనే ఆలోచనని విరమించుకున్నాడు.

✦✦✦

కాలం పరుగులో మరో నెల గడిచింది.


మార్చి నెల 23న వార్తలు వినడానికి కూర్చున్న కామేశం–

"భవానీ!" అంటూ పెద్ద కేక వేస్తే...

వంటింట్లో సామాన్లు సర్దుకుంటున్న భవాని...

"ఏమిటయిందండీ? అంత పెద్ద కేక వేశారు. హడలిచచ్చాను!" అంటూ పరుగు పరుగున కామేశం దగ్గరికి వచ్చింది.

"ముఖ్యాంశాలు చెప్పేరు... వివరాలు విందాం. కూర్చో! కూర్చో!!"



"నాకింకో పది నిమిషాలు పనుంది. అదయి పోతే వచ్చి తీరిగ్గా కూర్చుంటాను లెండి" అని వెళ్ళి పోబోతుంటే...

భవాని చేయి పట్టుకొని తన ప్రక్కన కూర్చో పెట్టుకున్నాడు కామేశం.

ఇంతలో, టీవిలో...

"వచ్చే నెల అనగా ఏప్రిల్ మొదటి తేదీ నుంచి 45 ఏళ్ళు దాటినవారందరూ వాక్సిన్ వేయించుకోవడానికి అర్హులు అని... కేంద్ర ఆరోగ్య శాఖ వారు సూచిస్తున్నారు"... అని వార్తలు వివరంగా చెప్పేరు.

"నీ పంతం నెగ్గించుకున్నావు భవాని!... ఇంక మనం ఏప్రిల్ మొదటి తేదీ ఉదయం ఎప్పుడవుతుందా అని ఎదురుచూడడమే. ఏమంటావు?"

"అవునండీ!... ఎంతేనా మోడీగారు నా మనసులో మాట తెలుసుకున్నారండి!"

"నాకైతే... ఆ రోజు ఎప్పుడు వస్తుందా... ఎప్పుడు తెలవారుతుందా అని ఆతృతగా ఉంది."

"నిజమే! నాకు అలాగే ఉంది. ఇంకెంత, ఓ వారం పది రోజుల్లో... మనం వాక్సిన్ వేయించుకొని... ఈ ముసుగుల మూటని అటక మీద పడేద్దాం!"


"ఐనా రెండోసారి కూడా వాక్సిన్ వేయించుకుంటే కానీ... ఈ మాస్క్ తీసి తిరగడం కుదరదటగా?!"


"ఇన్నాళ్లు గడిపింది, మరి కొద్ది రోజులు జాగ్రత్తగా గడపలేమా ఏమిటి?"


ఆ రోజునించీ, భార్యాభర్తలిద్దరూ ఏప్రిల్ ఒకటో తేదీ ఎప్పుడు వస్తుందా అన్న ఆలోచనతో, మగత నిద్ర రాత్రులు గడిపేరు.




# హార హాసం













# హరహాసం



న...
ఒక్క నెల్రోజులే కదండీ
కొత్తగా పెళ్ళయ్యింది ఆషాఢ మాసం కదా ఆవిడ పుట్టింటికెళ్తుంది
..హరిగోపాల్...


నా మొదటి పెళ్ళి చూపుల్లో చూసిన ఢిల్లీ వారి సంబంధం చేసుకొనుంటే నా జీవితం ఇంకా బాగుండేదేమో అని ఒక్కోసారి అనిపిస్తూ వుంటుదండీ.
..హరిగోపాల్...


..మా కోడలు మాకెవ్వరికీ భయపడదు కానీ.. మా ఇంట్లో బొద్దింకలకు చచ్చేంత భయపడుతుంది...
..హరిగోపాల్...


..చెప్పినట్టు వింటాడని ఈ రోబోని చేసుకున్నానే...
..హరిగోపాల్...


..అత్తగారిని అనవసరంగా ఇంట్లోంచి వెళ్లగొట్టా.. ఆవిడతో పోట్లాడుతూ కాలక్షేపం చేసేదాన్ని.. ఇప్పుడు పిచ్చ బోరు కొడుతోంది బాబోయ్...
..హరిగోపాల్...


..ఏమేవ్.. నేనేమైనా బరువు తగ్గానా... కాస్త చూసి చెప్పవ్...
..హరిగోపాల్...

# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## సారీ చెప్పింది అందుకా!

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

**త**ర్కారావ్ గొంతు సవరించుకుని-

"వీధి అంతా నిర్మానుష్యంగా ఉంది. ఆటో డ్రైవర్ కసిగా- "సార్ మీరు చెప్పిన వీధిలోకి వచ్చేసాం...కానీ మీరు ఇల్లు ఎక్కడో చెప్పడం లేదు!" బిక్కమొహం వేస్తూ చెప్పాడు.

'సరేలే ఉండవయ్యా!... నేనూ అదే కదా చూస్తున్నాను. మా ఆవిడ ఈ మధ్యే ఇల్లు మారింది. పైగా ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు... బహుశా ఫోన్ సైలెంట్‌లో ఉందేమో..." అని శేఖరం అసహనంగా చెప్పి... ఆటోలోంచి తల బయట పెట్టి అటూ ఇటూ ఆ వీధిని ఓసారి చూసాడు. అసలే రాత్రి పదకొండ యింది. పైగా చలికాలం. ఆటో అతని భుజం తడుతూ-'సరే మరో మారు ఈ వీధిని నెమ్మదిగా గమనిద్దాం. వెనక్కి తిప్పు దొరికి పోతుంది!" చెప్పాడు శేఖరం.

అతను నెత్తి కొట్టుకుని, గేరు వేసి వెనక్కి తిప్పాడు .

"ఏంటి సార్ మీరు!... అక్కడ, ఇక్కడ అంటారు కానీ ఎక్కడో చెప్పరు... అసలే మా ఆవిడ పదకొండు దాటితే అన్నం పెట్టదు." చెప్పాడు ఆటో అతను కాస్త భయంగా.

"నువ్వే పెట్టుకు తిను. అందులో ఇబ్బంది ఏముంది!" అన్నాడు శేఖరం.

దానికి ఆ ఆటో అతను పళ్ళు నూరుతూ-

"మీకు నవ్వులాటగా ఉన్నట్టుంది. అన్నం పెట్టదు అంటే వడ్డించదని కాదు సార్! నా



అన్నం మా పెంపుడు కుక్కకి వేస్తుంది. పైగా బయట తినకూడదని ఒట్టేయించుకుంది!"

"ప్చ్...అయ్యో!" అన్నాడు శేఖరం జాలిగా.

ఇంతలో, ఎదురుగా వస్తున్న ఓ స్కూటర్ ఆటోని గుద్దేసింది.

"వామ్మో నా ఆటో..." అని కిందకి దిగి చూసి- "దరిద్రుడా!... తాగి స్కూటీ నడుపుతున్నావా? ఇలా కుడిపక్కకు వచ్చి మరీ నా ఆటో గుద్దేశావ్!" అని ఆ స్కూటర్ వాడి కాలర్ పట్టుకున్నాడు.

ఆ గొడవకు వీధిలోని రెండు లైట్లు వెలిగాయి. కొందరు బయటకు వచ్చారు.

"నేను తాగలేదురా! రోడ్డు బాగోక స్కూటర్ ఇటు తిప్పబోతే అది అదుపు తప్పింది!" చెప్పాడు స్కూటరతను ఆటో అతన్ని నెట్టేసి.

ఇద్దరూ ఒకరిపైకి ఒకరు ఎగిరి, పందెం పుంజుల్లా కొట్టుకోబోతుండగా, శేఖరం అడ్డు పడి ఆపే ప్రయత్నం చేస్తూ... ఆటో అతన్ని ఇటు లాగేసాడు.

"నన్ను కొడతావా? నీ అంతు చూస్తా!" అంటూ ముందుకొచ్చాడు ఆ స్కూటర్‌వాడు.

"వదలండి సార్! తాగి గుద్దింది కాక, బుద్ధి లేకుండా, కొట్టకుండానే కొట్టానంటున్నాడు చూశారా?" ఆటో అతను రెచ్చి పోయాడు.

ఈ గొడవ పెద్దది కావడంతో చాలామంది బయటకు వచ్చారు.

వాళ్ళావిడ కూడా బయటకు వచ్చింది.

ఆమెని చూసి, సంతోషంగా- "హమ్మయ్య ఇల్లు దొరికింది. ఆటో అతన్ని వదిలేయండి, అతను మిమ్మల్ని కొట్టి ఉంటే, అందుకు నేను మీకు సారీ చెబుతున్నాను!" చెప్పాడు శేఖరం ఆ స్కూటర్ అతనితో.

"మీరు పెద్ద మనసుతో అన్న ఈ చిన్న మాట చాలు!" అతను వెళ్ళి పోయాడు.

"సార్ ఎందుకు వాడికి సారీ చెప్పారు. గొడవకి కారణమైనవాడు వాడే, పైగా పొగరుగా మాట్లాడాడు. దానికి మీరు వాడిని ఎందుకు క్షమించమని అడగడం?" అన్నాడు ఆటో అతను అసహనంగా.

...ఇప్పుడు చెప్పు! శేఖరం ఆ స్కూటర్ వాడికి సారి ఎందుకు చెప్పినట్టు?" అడిగాడు తర్కారావ్

"సింపుల్ సార్! ఆటోని గుద్దాడని, ఆ ఆటో వాడే కొట్టుంటాడని బలంగా నమ్మి, అతనికి బదులు ఇతను సారీ చెప్పేసి ఉంటాడు. అంతేనా సార్!" అడిగాడు సుబ్బారావ్

"కాదు తమరి బొంద! వాళ్ళిద్దరి గొడవకీ ఇళ్ళలోంచి కొందరు బయటికి వచ్చారు. వాళ్ళగొడవ ఇంకా పెద్దదైతే... మరికొంత మంది బయటికి వస్తారనే ఆలోచన వచ్చి... ఆ ఆటో డ్రైవరుని కుడి చేత్తో ఇటు లాగినట్టే లాగుతూ, ఎడం చేత్తో ఆ స్కూటర్‌వాడి కడుపులో గుద్దాడు. అనుకున్నట్టే గొడవ పెద్దదైంది, అందరితో పాటు, శేఖరం శ్రీమతి కూడా బయటికి వచ్చింది. దాంతో ఇల్లు దొరికింది. అదీ అసలు సంగతి... నువ్వు కనీసం దగ్గరగా కూడా చెప్పలేకపోయావు. కనుక, ఈసారి కూడా నీ జీతం పెంచడం జరగదు!" అని తర్కారావ్ చెప్పడంతో...

"మీ తర్కం మీదే కానీ, నా తరపు అర్థం చేసుకోరు కదా!" అనుకుంటూ,అక్కడినుండి కదిలాడు సుబ్బారావు.

# కట్టుడు పళ్ళు



యు.విజయశేఖర్, 9959736475

**సుందరం, ప్రసాద్ చిన్ననాటి స్నేహితులు.**

**చదువులు పూర్తయ్యాక వేరు వేరు ప్రాంతాలలో ఉద్యోగాలు చేశారు. ప్రస్తుతం ఇద్దరూ విశ్రాంత ఉద్యోగులు.**

**ప్రసాద్ తన కొడుకు భాస్కర్ పెళ్ళికి రావాలని సుందరానికి పెళ్లి పత్రిక పంపాడు. పెళ్లి కర్నూలు జిల్లా, చాగలమర్రిలో జరగబోతోంది. ప్రసాద్ సొంత ఊరు చాగలమర్రి కావడంతో కొడుకు పెళ్లి అక్కడ పెట్టుకున్నాడు.**

కరోనా కాలమైనా... పెళ్ళికి ఒక రోజు ముందుగానే వెళ్లడానికి సుందరం తగిన జాగ్రతలు తీసుకుని రాత్రి ఇంటి వద్దే భోజనం చేసి పది గంటలకు కడపకు వెళ్లే ప్రైవేట్ బస్సుకు రిజర్వేషన్ చేయించుకుని ఎక్కాడు. అది చాగలమర్రి మీదుగా వెళుతుంది.

ఉదయం ఐదు గంటలకు బస్ చాగలమర్రి చేరుకుంది.

సుందరం బస్ దిగే సరికి ప్రసాద్ బైక్‌తో అక్కడ సిద్దంగా ఉన్నాడు.

సుందరం భుజాన బ్యాగ్ తగిలించుకుని ప్రసాద్ బైక్ ఎక్కగానే "ఏరా!... ఎలా ఉన్నావు?... నిన్ను చూసి చాలా కాలమయ్యింది" అని ఎంతో ఆత్మీయంగా పలుకరించాడు.

"బాగున్నానురా! నీవెలా ఉన్నావు?" అన్నాడు సుందరం.

ఆ మాట ఈ మాట మాట్లాడేలోగా ప్రసాద్ ఇల్లు వచ్చింది.

ప్రసాద్ కుటుంబంలోని వారంతా సుందరాన్ని ఎంతో ఆప్యాయంగా పలుకరించారు.

"ఏమీ అనుకోకురా! ఇక్కడ లాడ్జిలు అంత సౌకర్యవంతంగా ఉండవు. అందుకే నీకు చిన్న విడిది ఇల్లు ఏర్పాటు చేశాను." అన్నాడు ప్రసాద్.

"దాందేముందిరా! నాకే ఇబ్బందీ లేదు పద!" అని సుందరం, ప్రసాద్ వెంట వెళ్ళాడు.

"ఇదేరా విడిది ఇల్లు! కాసేపు విశ్రాంతి తీసుకుని అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని మన ఇంటికి రా... టిఫిన్ చేశాక తీరికగా మాట్లాడు కుందాము!" అన్నాడు ప్రసాద్.

"అలాగే!" అని సుందరం కాసేపు నడుము వాల్చాడు.

గంట తరువాత తయారయ్యి ప్రసాద్ ఇంటికి వెళ్ళి టిఫిన్ చేసి, కాఫీ తాగాక, సుందరం, ప్రసాద్ కాసేపు ముచ్చటించుకున్నారు.

పెళ్లి మండపం ఏర్పాట్లు చూద్దామని ప్రసాద్‌తో పాటు సుందరం వెళ్ళాడు.


మధ్యాహ్నం భోజనం చేసి విశ్రాంతి తీసుకున్నాడు సుందరం. సాయంత్రం ఆ పనులూ ఈ పనులతో సమయం గడిచి పోయింది.

ప్రసాద్ కొందరికి రాత్రి విందు ఏర్పాటు చేశాడు సుందరం భోజనం చేశాడు.

"పెళ్లి రేపు ఉదయం ఎనిమిది గంటలకు... నీవు ఆరు గంటలకు లేస్తే సరిపోతుంది!" అన్నాడు ప్రసాద్.

"అలాగే లేరా!" అన్నాడు సుందరం.

సుందరం విడిది గదికి వచ్చి బట్టలు మార్చుకుని సెల్‌లో ఆరింటికి అలారం సెట్ చేసి, కట్టుడు పళ్ల సెట్టు గూట్లో పెట్టి పడుకున్నాడు.




సెల్ అలారం మోగడంతో నిద్ర లేచాడు సుందరం.

బ్యాగ్‌లో నుండి బ్రష్,పేస్ట్ తీసి బ్రష్ చేస్తూ గూట్లో పెట్టిన పళ్ల సెట్ కోసం చూశాడు.

అది అక్కడ లేదు... కింద పడిందేమోనని చూస్తుండగా గోడ కన్నంలో నుంచి ఒక ఎలుక వెళ్లింది. అయితే ఇది ఎలుక చేసిన పని అయి ఉంటుందని సుందరం హతాశుడయ్యాడు.

బాత్ రూంలో బ్రష్ చేసి వచ్చి గోడ కన్నం వద్ద కూర్చుని–

"ఎలుకా! నీకు పుణ్యం ఉంటుంది... నా పళ్ల సెట్ తెచ్చి ఇవ్వవే?" అని దీనంగా వేదు కున్నాడు.

ఎంత సేపటికీ ఎలుక జాడ లేదు.

దగ్గర ఉంటే రాదని లేచి బ్యాగ్ తీసి బిస్కట్ ప్యాకెట్ ఓపెన్ చేసి ఒక బిస్కట్ కన్నానికి కాస్త దూరంగా పెట్టి... మంచం మీద వచ్చి కూర్చున్నాడు.

ఒక పది నిముషాలకు కన్నంలో నుండి ఎలుక వచ్చి బిస్కట్‌ను నోట కరుచుకుని పరుగుతీసింది.

కన్నంలో పట్టేంత పుల్ల కోసం గదిలో కలియ చూశాడు... కనపడలేదు కానీ గోడకు ఒక స్టీల్ హ్యాంగర్ కనిపించింది. దానిని తీసి ఒక వైపు విరగొట్టి సాపుగా చేసి కన్నంలోకి పోయినంతా దూర్చి అటూ ఇటూ తిప్పి బయటకు లాగాడు.

ఏమీ లాభం లేకపోయింది.

ఇక పళ్ల సెట్ మీద ఆశ వదులుకుని స్నానం చేసి, డ్రస్ వేసుకుని, మాస్క్ పెట్టుకుని పెళ్లి మండపానికి వెళ్ళాడు సుందరం.

పెళ్లి తంతు జరుగుతోంది.

టిఫిన్ చేసే వాళ్లు చేస్తున్నారు.

సుందరం ప్లేట్ తీసుకుని రెండు ఇడ్లీలు కాస్త పొంగలి పెట్టుకున్నాడు. వడ నమలడానికి ఇబ్బంది కలుగుతుందని వేసుకోలేదు. పోయింది ముందరి పళ్ల సెట్ మరి, మాస్క్ తీసి కాస్త దూరంగా వెళ్ళి తిని, కాఫీ తాగి మాస్క్ పెట్టుకుని ప్రసాద్ వాళ్ల కుటుంబాన్ని పలుకరించి... ఒక చోట కూర్చున్నాడు.

సుందరం కుర్చీలో కూర్చున్నాడన్న మాటే గాని, పళ్ల సెట్ పోయిందనే బాధే ఎక్కువగా ఉంది.

అందుకు కారణం ఆ సెట్ దాదాపు ఇరవై సంవత్సరాల నుండి అంటి పెట్టుకుని ఉంది.

'రోజూ తీసి పెట్టడం ఎందుకు నాన్న గారు... మొత్తం ఖర్చు నేను పెట్టుకుంటాను.' అన్నాడు కొడుకు రవి.

సరే కదా అని ఒక రోజు డెంటల్ డాక్టర్ వద్దకు వెళితే "మీవి రెండు పళ్లు పోయాయి పెర్మనెంట్‌గా చేయాలంటే ఊడిపోయిన పళ్లకు సపోర్ట్ కోసం అటు పక్క ఇటు పక్క పళ్లను కాస్త అరగదీయ్యాల్సి వస్తుంది దీనిని బ్రిడ్జ్ అంటారు... ట్రీట్మెంట్, మూడు రోజులు సిట్టింగ్స్ తరువాత కొలత తీసుకుంటాము మొత్తం నాలుగు పండ్లకు పదహారు వేలవుతుంది!" అన్నాడు డాక్టర్.



"మళ్లీ చెబుతాను" అని బయట పడ్డాడు సుందరం.

ఈ కరోనా కాలంలో కాస్త వాయిదా వేస్తే బాగుంటుందని అనుకున్నాడు.

అలా కొంత కాలం గడిచింది...

ఇప్పుడు మాస్క్ ఉంది కాబట్టి సరి పోయింది లేక పోతే ముందరి తొర్రి పళ్లు కనిపించి పరువు పోయేది అని అనుకుంటుండగానే...

"ఏరా బాగున్నావా?" అన్న పిలుపుతో వెనుక నుండీ సుందరం భుజం మీద చెయ్యి పడింది.

సుందరం తిరిగి చూశాడు...

వాడు శ్రీకాంత్.

''బాగున్నానురా! నీవేలావున్నావు?'' అన్నాడు సుందరం.


"బాగున్నానురా... మనం కలిసి దాదాపు పది సంవత్సరాలు అయినట్టు ఉంది కదూ!" అన్నాడు శ్రీకాంత్.

సుందరంతో పాటు శ్రీకాంత్ కూడా స్కూల్ మిత్రుడే కానీ సుందరం, ప్రసాద్‌ల అంతగా శ్రీకాంత్ ఉండడు.

మాంగల్యధారణతో పాటూ అన్నీ కార్యక్రమాలు పూర్తయ్యాయి. వధూవరులను ఆశీర్వదించాడానికి మండపం పైకి వెళుతున్నారు పెళ్ళికి వచ్చిన వారు.

"పదరా మనమూ వెళదాము!" అన్నాడు శ్రీకాంత్.

సుందరం లేచాడు.




ప్రసాద్ ఫోటోలు తీయమన్నాడు. మాస్క్ తీసి ఫోటోలకు ఫోజులిచ్చాడు.

వెంటనే మాస్క్ వేసుకుని కిందికి వచ్చి కాసేపు ముచ్చటించుకున్నారు.

"రారా... భోజనం చేద్దాము... నేను ఏదో ఒక బస్సు పట్టుకుని వెళ్ళాలి!" అన్నాడు శ్రీకాంత్. ఈ లోగా ప్రసాద్ కూడా వచ్చి భోజనానికి లేవండి అన్నాడు.

సుందరానికి లేవ లేక తప్పలేదు. ప్లేట్ తీసుకుని మాస్క్ తీసి జేబులో పెట్టుకున్నాడు

బఫే పెట్టారు వడ్డించే వారితో శ్రీకాంత్ గట్టిగా ఉన్న స్వీట్స్, పరోటా అవి పెట్టించుకున్నాడు. సుందరం పులిహోర,వెజిటబుల్ బిర్యానీ లాంటివి పెట్టించుకుని ఒక మూలాన వెళ్ళి తినసాగాడు.

"ఏరా ముక్కల కూర అవి వేసుకోకుండా ఇదేం తిండిరా?" అన్నాడు శ్రీకాంత్.

మాట్లాడితే తొర్రి పళ్లు కనబడతాయని, ఆగు చెబుతానని చేతితోనే సైగ చేసి... సాంబారు తోను, పెరుగుతోనూ అన్నం తిని చెయ్యి కడుగుకుని... నీళ్లు తాగి మాస్క్ పెట్టుకుని శ్రీకాంత వద్దకు వెళ్లి.

"ఏమీ లేదు రా! ఈ మధ్య శాఖాహారమే ఇష్టపడుతున్నాను. నీవు తినేసి రా నేను మన వాడితో మాట్లాడుతుంటాను!" అన్నాడు.


విషయం ఎవరికి తెలిసినా పరవాలేదు కానీ శ్రీకాంత్‌కు తెలిస్తే ఇటు అన్ని పేపర్ల లోను, అటు ఆకాశవాణిలోను వచ్చినంతగా ఉంటుంది. శ్రీకాంత్ వచ్చి నాకు బస్ టైమ్ అవుతోందని ప్రసాద్‌కు, సుందరానికి చెప్పి రిటర్న్ గిఫ్ట్ తీసుకుని వెళ్లిపోయాడు.

రాత్రి పదింటికి హైదరాబాద్ బస్ వచ్చే చోటుకు వచ్చాక ప్రసాద్‌కు బై.. బై చెప్పి బస్ ఎక్కాడు సుందరం.


బస్ ఎక్కాడే గాని కట్టుడు పళ్ల సెట్ పోయినందుకు బాధ పడుతూనే మెల్లగా నిదురలోకి జారుకున్నాడు తెల్లారి ఆరింటికి హైదరాబాద్ చేరుకున్నాడు.


ఇంటికి వెళ్ళాక విషయం చెప్పాడు భార్యకు, కొడుకుకు వాళ్లు ఎగిరి గంతేసినంత పని చేశారు.


సుందరం మాత్రం నొచ్చుకున్నాడు.





# హార హాసం



...ఈ వేళలో నీవు... ఏం చేస్తు వుంటావో....
అనుకుంటు వుంటాను...ప్రతి నిమిషమూ నేను...
..హరిగోపాల్...


మీ అమ్మకు మోకాళ్ల నొప్పులట.. ఇహ
వంట చేయలేనంటుంది.. అర్జంటుగా మీ అమ్మను
ఏదైనా ఆశ్రమంలో చేర్పించేసి.. మనకు
ఓ వంట మనిషిని పెట్టండి
..హరిగోపాల్...


ఇరవయ్యేళ్ల క్రితం ఇదే బస్టాండు..ఇదే వర్షం..
ఇదే సీను.. మొదటి సారి మనం కలుసుకున్నాం..
క్షణికావేశంలో భార్యాభర్తలయ్యాం.. ఆ
దుర్ఘటన నేనిప్పటికీ మర్చిపోలేను...
STOP
..హరిగోపాల్...


నేను కూడా వస్తా.. నా అభిమాన హీరో
గున్నారావ్ మీద కూడా దాడి చేయండీ..
ఎన్నాళ్ల నుంచో ఆయన్ని
చూడాలనుంది..
INCOME TAX OFFICER
ఐటీ దాడులు
..హరిగోపాల్...


..ఏం బ్యాడ్‌లక్‌రా బాబూ నీది.. నువ్వు మిస్సయ్యావు గానీ
నిన్న పార్టీలో ఎన్ని ఐటమ్స్ అనుకున్నావ్.. చికెన్, మటన్,
మందు, బిర్యాని అబ్బబ్బబ్బబ్బ బ్బా...
ICU
HOSPITAL
..హరిగోపాల్...


ఇది నాకు బాగా నచ్చిన సెంటిమెంట్ బండి బ్రో
ఎన్ని సార్లు ఎంత తాగొచ్చినా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో
పోలీసులకి దొరక్కుండా సేఫ్టీగా ఇంటి దగ్గర
దించుద్ది...
..హరిగోపాల్...







సినీ హాస్యనటులు, రచయిత

# కృష్ణభగవాన్ ఫన్ ప్రశ్నలకు-
# సుదర్శనమ్ పంచ్ సమాధానాలు

Cartoons: Samgram

✦ మంచితనం కరోనా వ్యాధిలా అంటువ్యాధి అయితే ఎలా ఉంటుంది?
**‘అది’ అంటుకోకుండా జనం పోలోమని, ఎగబడి వ్యాక్సిన్ వేయించుకుంటారు... ఏ ప్రభుత్వ ప్రకటనలు అక్కర్లేకుండా!!**





✦ దేవుడు ప్రత్యక్షమై ఏం కావాలో కోరుకో మంటే ఏం కోరుకోమంటారు?
**‘నువ్వే కావాలి’ అని ఆయన్నే కోరుకుంటే పోలా?!... అప్పుడు పోతాయి అన్ని కోరికలు... కోరుకోవడానికి ఏం మిగలకుండా!**



✦ ‘నా ఉప్పు తిని నన్నే మోసం చేస్తావా?’ అని ఎక్కడ వాడకూడదు?
**ఉప్పు మాత్రమే పెట్టిన చోట!**




✦ ఎంకి పెళ్ళి సుబ్బి చావుకి రావటం అంటే ఏంటి?
**పక్కోడెవడో ‘ఛారిటీ’ చేసి పేరులో పెద్దోడై ఎదిగిపోతుంటే... ‘నిజంగా ఎదగటం’ అంటే ఏంటో తెలీని పెద్దోడు చిన్నతనం ఫీలై పోయి... చచ్చినట్టు తను కూడా ఛారిటీ ప్రకటించడం!**




✦ దెయ్యాలన్నీ తెల్లబట్టలు కడతాయి కదా... అవి వాడే సబ్బేంటి?
**బట్టలు, సబ్బుల గోల వాటికి లేదు... ఒళ్ళంతా తెల్ల పెయింట్ వేసుకు తిరుగుతాయి... ఇంతకీ ఈ ఇన్ఫర్మేషన్ మీకెందుకో?!**

✦ సంసారం మీలో ఉందా... మీరు సంసారంలో ఉన్నారా?
**ఎవరు ఎవరిలో ఉన్నా... సారం ఉంటేనే అది రసాత్మకం!!**




✦ పెరుగు ముందు పుట్టిందా? తోడు ముందు పుట్టిందా?
**జవాబు ముందా... సమాధానం ముందా?... మీకు ఏది ముందు కావాలో చెప్పండి ముందు!!**







✦ హాస్యానందం అందరి ఇళ్ళల్లో ఎప్పటికి ఉంటుంది?
**ఇప్పటికే ఎందరి(రో) గుండెలోగిళ్ళలోనో ఉంది... అది చాలదూ!!**

✦ మనిషి పోయాక అందరు మెచ్చుకుంటారు? మరి బతికుండగా ఎందుకు మెచ్చుకోరు?
**హమ్మో... బతికుండగా మెచ్చుకుంటే మె(చె)ట్టెక్కెయదూ! పోయాక ఎంతైనా పొగొడొచ్చు ఎదిగి పోలేడుగా!**



✦ డాక్టర్ తన క్లినిక్ ఓపెన్ చేయగానే ఏమని దణ్ణం పెట్టుకుంటాడు?
**ఆయన పెట్టుకోడు...పేషెంట్లే పెట్టుకుంటారు...'లోపల్నించి క్షేమంగా బయటికొచ్చి ఇంటికెళ్ళేలా చూడు సామీ' అని!**







✦ చలంగారు బ్యాంకాక్‌లో పుడితే ఎవరి మీద రాసేవారు?
**ఇక్కడ 'స్త్రీ'ల మీద రాసారు... అక్కడ స్త్రీల 'చేత' రాయించేవారేమో!**


✦ ఈ భూమ్మీద మీరు మీతో పాటు ఇంకొకరు మిగిలి ఉంటే... ఎవర్ని కోరుకుంటారు?
**మిమ్మల్నే! ప్రశ్నలడగడానికి ఎవరో ఒకరు ఉండాలి కదా!!**




✦ మంచి చేస్తే మనుషులుగా పుడతాం అంటారు... మరి జంతువులు మంచి చేస్తూ మనుషులుగా పుడుతున్నాయా?
**అవి ప్రస్తుతం 'మనుషులు'గా పుట్టడానికి ఇష్టపడటం లేదంట!**



✦ తెరమీద భర్తగా, కొడుకుగా, తండ్రిగా, పాత్రల్లో నటిస్తారు, మర్చిపోతారు... మరి అదే నిజ జీవితంలో?
**మర్చిపోదామన్నా మిగతావాళ్ళు మర్చిపోనివ్వరు!**



✦ మీరు రోజూ చూస్తారు, నవ్వుతారు, సోకులు పోతారు కాని అది దగ్గరకు రాదు... అదేంటి?
**అద్దంలో ప్రతిబింబం!**



# “కార్టూన్లు పెరిగాయి... గుర్తింపు తగ్గింది!”

-హరగోపాల్



**హరగోపాల్... తెలుగు కార్టూనిస్టులలో ఒక మంచి గుర్తింపు ఉన్న కార్టూనిస్టు! నీట్‌గా బొమ్మలు గీసే మన కొద్దిమంది కార్టూనిస్టులలో హరగోపాల్‌గారు ఒకరు. వేసే కొద్ది కార్టూన్లయినా శ్రద్ధగా వేస్తూ అందరి మన్ననలు అందుకుంటారు. తన వ్యాపారాన్ని ఒకవైపు నిర్వహిస్తూనే మరోవైపు మంచి మంచి కార్టూన్లు వేస్తున్న హరగోపాల్‌గారి ప్రత్యేక సంచిక సందర్భంగా... తోటి కార్టూనిస్టులందరి ప్రశ్నలకు సమాధానాలిచ్చి, ఆయనేంటో ఆవిష్కరించిన ఇంటర్వ్యూ ఇది.**

**బాలి:** ‘దెయ్యాలు లేక ఆత్మలు’ హాస్యంగా మాట్లాడుకుంటున్నట్టు వందలాది కార్టూన్లు గీసాడో కార్టూనిస్టు. బొమ్మల పరంగా ఆ స్టయిల్ సింపుల్ అండ్ సుపర్బ్. దాని వల్లే నాకు వంద లాది మంచి అభిమానులు ఏర్పడ్డారని ఒక మీటింగ్‌లోనూ శలవిచ్చాడు. దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?

*జ: కార్టూనిస్టు గీసాడు... పాఠకులు స్పందించారు, స్పందిస్తారని ఇంకా గీసాడు. వాళ్ళకు నచ్చి, నవ్వి అభిమానించారు... ఆయనకు పేరొచ్చింది... వారికి ఆనందమేసింది. విషయం ఏదైనా (దెయ్యం/ఆత్మ) నవ్వించాలన్న కార్టూనిస్ట్ లక్ష్యం ఫలించింది.*

**జయదేవ్:** మీ ప్రత్యేక శైలికి మీరు చేసిన కృషి గురించి చెప్పండి.

*జ: మీలాంటివారి పెద్దల కార్టూన్లు గమనిస్తూ - సూచనలు పాటిస్తూ ఇంకా ఇంకా నేర్చుకుంటూనే వున్నా.నాది ప్రత్యేకశైలి అని అభినం దించినందుకు ధన్యవాదాలు సార్. ఉత్తమ్‌గారు, మీరు గీసిన ఏని మేటెడ్ స్టైల్ బొమ్మలు నన్ను బాగా ప్రభావితం చేసాయి. కార్టూన్ బొమ్మను క్లియర్‌గా తలభాగం నుండి కాళ్ళ వరకు నీట్‌గా మీరు గీసే విధానం నచ్చి నేను అలా గీయడానికి ప్రయత్నిస్తున్నా. సీనియర్ కార్టూనిస్ట్ శ్రీరామకృష్ణగారు సూచించిన క్రోక్విల్ నిబ్‌తో నచ్చిన విధంగా గీస్తుంటే హాయిగా తృప్తిగా వుంది.*

**సరసి:** మీకు కార్టూన్లు వెయ్యడం ఎంతో ఇష్టమైన హాబీ. “డియర్, నా కోసం కార్టూన్లు వెయ్యడం మానెయ్యవా ప్లీజ్” అని మీరెంతగానో ప్రేమించే ప్రియురాలు గోముగా అడిగిందను కోండి. మీరేం చేస్తారు?

*జ: సరసి గారి ‘సరసం’... నేనెంతగానో ప్రేమించే ప్రియురాలు (ఇప్పుడు మా ఆవిడే అనుకోండి) కార్టూన్లు గీయడం మానేయమంటే సరే ఊ అంటా...తర్వాత ఊహు అంటా!!*

**బ్నిం:** మీలో నాకు నచ్చనిది... మీరు ఎక్కువగా కార్టూన్స్ వేయక పోవటం...కారణం?

*జ: నిజంగా నాకూ చాలా బాధగా వుంది. మధ్యలో పని వత్తిడి వల్ల చాలారోజులు కార్టూన్లు గీయడంపై ధ్యాస పెట్టలేదు. ‘భగవంతుడు మనకిచ్చిన వరాన్ని’ వదలొద్దని ఇప్పుడు రెగ్యులర్‌గా గీస్తున్నాను. ఇక ఆపేదేలే....*

**ఏవీఎమ్:** ప్రస్తుత పరిస్థితులలో కార్టూనిస్ట్ లు ఏమి చేస్తే అందరికి ఉపయోగంగా వుంటుంది?

*జ: సభ్య సమాజానికి మెసేజ్ ఇవ్వకపోయినా నెగిటివ్ ఎనర్జీ - క్రైమ్‌ని ప్రోత్సహించకుండా పాజిటివ్ ఎనర్జీ - హెల్తీ కార్టూన్స్ తెలుగుదనం జోడించి గీయగలిగితే కార్టూనిస్ట్‌గా లక్ష్యం నెరవేరినట్టే.*


**గోపాలకృష్ణ:** కార్టూనిస్ట్‌గా రాణించాలంటే ఏ ఏ అంశాలు పరిగణ లోకి తీసుకోవాలి మరియు కార్టూన్‌కి బొమ్మలు ముఖ్యమా? ఐడియా ముఖ్యమా?

*జ: కార్టూన్‌కి ఐడియా, బొమ్మలు, ముఖ్యంగా మంచి క్యాప్షన్ ఈ మూడింటిని శ్రీ సరసిగారిలా బ్యాలెన్స్ చేస్తూ గీయగలిగితే గీసిన కొన్ని కార్టూన్లకైనా మంచి ఆదరణ లభిస్తుందని నా అభిప్రాయం. అందుకు భాష మీద పట్టు , పుస్తక పఠనం, పరిసరాలని గమనిస్తూ సాధన చేస్తే మంచి కార్టూనిస్ట్‌గా రాణించవచ్చు.*

**బాచి:** నేను మీకున్న అభిమానుల్లో ఒకడిని. జస్ట్ తలలు మాత్రమే వేసి కార్టూన్ క్రియేట్ చేస్తారు... ఈ టెక్నిక్ ఎక్కడ నేర్చుకున్నారు?

**నాగిశెట్టి:** మీ కార్టూన్లలో ఎక్కువగా తలకాయలు పెట్టి వేసినవి ఎక్కువగా ఉంటాయి. దీనికి ప్రత్యేకమైన కారణం ఏదైనా ఉందా? (మీ తలకాయల స్ఫూర్తితో నేనూ కొన్ని వేశానను కోండి)

**కృష్ణ:** మీ కార్టూన్లు ఎంతో చూడ ముచ్చటగా ఉంటాయి. మీ కంటూ ఒక స్టైల్ సృష్టించుకున్నారు. అలాగే ఓన్లీ తల కాయలు మాత్రమే గీసి, క్యాప్షన్స్ రాయటం అనే ప్రక్రియ మీరే మొదలుపెట్టారనుకుంటా! అలా గీయాలనే ఆలోచన ఎలా వచ్చింది తెలపగలరు?




**రామ్‌శేషు:** మంచి లైనింగ్ కలిగిన కొద్దిమంది తెలుగు కార్టూనిస్టులలో మీరు ఒకరు. కేవలం తలలతోనే కొన్ని కార్టూన్లు గీశారు. దానికి ప్రత్యేకమైన కారణం వుందా?

**శాబా:** మీరు కేవలం తల వరకే బొమ్మలు గీసి, వాటిల్లోనే భావాలు పలికించిన కార్టూన్‌లు ఎన్నో ఉన్నాయి. అలా చేయటం ఒక ట్రెండ్. అసలు అలాంటి ఆలోచన ఎందుకు కలిగింది?

**తోపల్లి ఆనంద్:** మీ బొమ్మలు కాప్షన్ చూడకపోయినా నవ్విస్తాయి. చిన్న సందేహం..బొమ్మలు ఎక్కువసార్లు తలల వరకే వేయడంలో ఏదైనా కిటుకుందా?

**జ:** **బాచిగారు, నాగిశెట్టిగారు, కృష్ణగారు, రామ్‌శేషుగారు, శాబగారు, తోపల్లి ఆనంద్‌గారు ధన్యవాదాలండీ నా తలకాయల కార్టూన్లు మీకు నచ్చినందుకు!**

**కార్టూన్లలో ఒక ఆడ, మగ – ఇద్దరు ఆడాళ్ళు – ఇద్దరు మగాళ్ళు వుండే కార్టూన్లు గీస్తున్నప్పుడు అందరికీ కామన్‌గా చీర, పాంటు, చొక్కా గీస్తున్నప్పుడు ఐడియా వచ్చింది... ఓన్లీ హెడ్స్‌తో గీస్తే ఎలా వుంటుందని. అందుకు ఆంధ్రభూమి ఎడిటర్ సి.కనకాంబర రాజుగారు ప్రత్యేకంగా అభినందించి ప్రోత్సహించారు. తర్వాత ఉత్తమ్‌గారు, జయదేవ్‌గార్లు ఏనిమేటెడ్ కార్టూన్స్ హావభావాలు ముక్కు, నోరు, పళ్ళు, నాలుక...ఇలా క్లియర్‌గా గీయడం గమనించి సాధన చేసా... అది మీకు నచ్చి నన్ను అభినందించి ప్రోత్సహిస్తున్నందుకు పేరుపేరునా ధన్యవాదాలు.**

**పెండేల:** మీకు కార్టూన్ ఐడియాస్ ఎలా వస్తాయి? ఒక కార్టూన్ వేయడానికి మీకు ఎంత సమయం పడుతుంది?

**జ:** ***ఏదో పని చేస్తున్నప్పుడు... ఏదైనా సంఘటనలు చూస్తున్నప్పుడు ఐడియాలు చాలా వస్తుంటాయి... కానీ అందులో చాలా మటుకు గుర్తుండవు. ఏవో ఒకట్రెండో గుర్తున్న వాటిల్లో కొంచెం దెవలప్ చేసి కార్టూన్‌గా గీస్తా... ఓ కార్టూన్‌కి నాకు 30 నిముషాల నుండి 45 నిముషాలు పడుతుంది. పనివత్తిడి వల్ల కొన్నిసార్లు 3-6 నెలలు కూడా ఒక్క కార్టూన్ కూడా గీయని సందర్భాలున్నాయి.***

**పారేపల్లి సత్యనారాయణ:** మీకు బాగా సంతృప్తి నిచ్చిన కార్టూన్ ఏది?

**జ:** *అమ్మనాన్నలను అనాథాశ్రమంలో చేర్పించే అంశం, పెళ్ళి, వరకట్నం అనే అంశాలపై గీసిన కార్టూన్లు కొన్ని సంతృప్తి నిచ్చాయి.*

**తుంబలి శివాజీ:** మీరు వ్యంగ్య చిత్రం వేయాలనుకున్నప్పుడు ప్రాతిపదికగా తీసుకునే అంశాలేంటి? వాటి ప్రాధాన్యత లేమిటి?

**జ:** ***క్యాప్షన్ (డైలాగ్) ఒకటి రెండు లైన్లలో అర్థవంతంగా ఎలా రాయగలం అని (నేనందులో వీక్), బొమ్మలు సాధ్యమైనంత ఫ్రీ మూవ్‌మెంట్ (బిగిసిపోయినట్టు కాకుండా) గీయాలని.***

**లాల్:** మీ కార్టూన్లు ఆంధ్రభూమి తదితర పత్రికలలో చాలా ఎక్కువ సంఖ్యలో వచ్చేవి. ప్రతీ వీక్లీలో కనీసం పదికి తగ్గకుండా వస్తూ ఉండేవి. అలాంటి పత్రికలే కరవైన ఈ రోజుల్లో హాస్యప్రియులను మీ కార్టూన్లతో మీరెలా చేరగలరు? ప్రత్యామ్నాయమేమిటి?

**జ:** ***నేనీరోజు కార్టూనిస్టుగా గుర్తింపు పొందానంటే అది ఆంధ్రభూమి ఎడిటర్ గారి ప్రోత్సాహం వల్లే. పాఠకులు కరువై పత్రికలు మూతపడుతున్న టైంలో గీసిన కార్టూన్లు ఎక్కడ పంపాలో తెలియక నిరుత్సాహపడుతున్న రోజుల్లో ఎలక్ట్రానిక్ మీడియా వల్లే కొంత ఊరట కలిగింది. ఓ కాలంలో ఎడిటర్ సెలెక్ట్ చేసిన కార్టూన్లు కథలూ సీరియల్స్‌తో బాటు అచ్చయితే***

పొందిన ఆనందం పూర్తిగా కోల్పోయాం. ప్రస్తుతం మనకి సోషల్ మీడియా తప్ప గత్యంతరం లేదు.

**భువన్:** ఉత్తమ కార్టూన్ అంటే ఏది... బొమ్మలు బాగున్నదా... ఐడియా గొప్పగా ఉన్నదా... బాగా నవ్వు తెప్పించేదా... దీర్ఘంగా ఆలోచింప జేసేదా... వీటిలో ఎలాంటి కార్టూన్లను గీయటానికి మీరు ఇష్టపడతారు?

జ: ఉత్తమ కార్టూన్‌కి ఐడియా – బొమ్మలు రెండూ ముఖ్యమే. నా మటుకు నవ్వు తెప్పించే కార్టూన్లు గీయడానికే ఇష్టపడతాను.

**మోహన్ కుమార్:** కార్టూన్ ప్రక్రియలో ఏ అంశం మీకు కష్టంగా అనిపిస్తుంది, అలాగే ఏ అంశం సులువుగా అనిపిస్తుంది?

జ: ఐడియా వచ్చినా దాని సందర్భాన్ని బట్టి డీటైల్డ్‌గా పరిసరాలను కూడా గీయడం కష్టంగా భావిస్తా... ఉదా:ఒక పెళ్లి సందర్భం గీయాలంటే సందడిగా ఏదెనిమిది క్యారెక్టర్లయినా గీయాలి చాలా కష్టం... ఏదో ఇద్దరు ముగ్గుర్ని గీసి, 'మమ' అనిపించడం ఈజీ.

**కళ్యాణం శ్రీనివాస్:** మీలాంటి బెస్ట్ కార్టూన్ ఐడియాలు రావాలంటే ఔత్సాహికులైన కార్టూనిస్టులకు మీరు ఇచ్చే సూచన లేదా సలహా ఏమిటి ?

జ: బుక్ రీడింగ్, భాషమీద పట్టు–నీట్‌గా బొమ్మలు – అనుకున్న ఐడియాను ది బెస్ట్‌గా ప్రెజెంట్ చేయడానికి కృషి చేస్తే తప్పక రాణిస్తారు... నేనూ ప్రయత్నిస్తూనే ఉంటా!

**అరుణ్:** పత్రికల్లో కార్టూన్లు ప్రింటింగ్ అయినప్పటి కాలానికి.. ఇప్పుడు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా కార్టూన్లకి ప్రాచుర్యం పెరిగిందంటారా ?

జ: అప్పట్లో టీవీలు లేనప్పుడు పత్రికలు చదివే పాఠకుల దృష్టిలో కార్టూనిస్టులు సెలబ్రిటీలు. ఈరోజు ఎలక్ట్రానిక్ మీడియాలో ఎన్ని కార్టూన్లు పోస్ట్ చేసినా కనీసం సంతకం కూడా ఎవ్వరూ చూడట్లేదు. నేను కార్టూనిస్టునని మనమే పరిచయం చేసుకుంటే తప్ప. కార్టూన్లు పెరిగాయి... గుర్తింపు తగ్గింది!

**విజయ్:** కార్టూన్లు హాస్యంగానే ఉంటే మంచిదా, సందేశాత్మకముగానా,లేక సృజనాత్మకత మిశ్రిత,పరివర్తనమైన అవగాహన కోసమా...మీ దృష్టిలో ఎలా ఉండాలనుకుంటున్నారు?

జ: సృజనాత్మకంగా, కొత్తదనంతో సమస్యను హైలైట్ చేస్తూ హాస్యాన్ని పండిస్తూ అందంగా గీసిన కార్టూన్లు చూసి పాఠకులు నవ్వగలిగితే చాలు!

**ఆదినారాయణ:** అన్ని కళలకు ఎంతోకొంత ప్రోత్సాహం దొరుకుతోంది! కార్టూన్ కళకి మాత్రం ఎలాంటి ప్రోత్సాహం లేదు ప్రభుత్వంనుంచి గుర్తింపు లేదు లోపం ఎక్కడుందంటారు?

జ: మంచి మంచి వార, మాస పత్రికలే చదివే పాఠకులు కొనేవారు లేక మూతపడ్డాయి. ఎవరి ప్రోత్సాహం ఆశించకుండా మనలో వున్న కళని మనమే అభివృద్ధి చేసుకుంటూ వుంటే ఎవరు గుర్తించాలో వాళ్ళే గుర్తిస్తారు.

**డా॥ రావెళ్ళ:** కార్టూనిస్ట్ గా మీరు సాధించిన విజయాలు?

జ: అవార్డులు రివార్డులు అని కాదు గానీ నన్ను మీరందరూ మీ తోటి కార్టూనిస్టుగా గుర్తించారు. అదే గొప్ప విజయం!

**అర్జున్:** మీ కార్టూన్లు బాగుంటాయి! మీరు ఎక్కువగా క్లోజప్ కార్టూన్లు గీయడానికి కారణం!?

జ: ధన్యవాదాలండీ అర్జున్‌గారూ! బొమ్మలో క్లియర్ హావభావాల కోసం ప్రయత్నిస్తున్నప్పుడు... వెనకాల బ్యాక్‌గ్రౌండ్‌ని తక్కువగా గీసినప్పుడు అవి క్లోజప్‌లో కనిపించి వుండవచ్చు.

**బన్ను:** నాకు తెలిసి మీరు రెండు తలకాయలతోనే ఎక్కువ కార్టూన్స్ గీసారు... ఊ అంటారా? ఊహూ అంటారా?

జ: కొంత బద్ధకం వల్లే అనుకుంటా... 'కొన్ని' మాత్రమే తలకాయల కార్టూన్లు గీస్తుండేవాడిని. అన్నీ కాదు.

**చక్రవర్తి:** హాస్యమూ ఆనందమూ... కో'రాము'. పండ'గ' గా పత్రిక వస్తోంది. మరింత ఆదరణ సాధించి పెట్టడానికి కార్టూనిస్ట్‌గా ఏమి చేయాలంటారు?

జ: ప్రతి నెలా పండగలా హాస్యానందం పత్రిక రాముగారి కృషి వల్లే రావటం వల్ల ఇంకా కార్టూన్లు గీయగలుగుతున్నాం... హాస్యానందం లాంటి పత్రికలు నిలబడడానికి మన వంతు కృషిగా చందాదారులని చేర్పించి మహారాజ పోషకులు అనిపించుకుంటే కార్టూనిస్టుగా మనం పాఠకుల్లోకి వెళ్లి మరింత ఆదరణ పొందవచ్చు.


**వి.నాగ్రాజ్:** కార్టూన్ కళ ప్రయోజనాలు చెప్పండి?... మనతెలుగు కార్టూన్ కమర్షియల్ స్థాయికి చేరకపోవడానికి కారణం ఏమై ఉంటుందంటారు?


జ: పత్రికను కొని చదివే పాఠకులు కరువైన ఈ రోజుల్లో పత్రిక యాజమాన్యం కమర్షియల్‌గా నిలదొక్కుకోలేక పత్రికలు మూసేస్తుంటే – మళ్లీ మంచిరోజులు రావాలని కోరుకోవడం తప్ప ఏం చేయలేం.

**భగవాన్:** కార్టూన్లు వేయాలన్న ప్రేరణ ఎలా కలిగింది... మొట్టమొదటి కార్టూన్ ఎప్పుడు ప్రచురణకు నోచుకుంది... ఏ అంశాలపై కార్టూన్లు వేయడానికి ఎక్కువ ఇష్టపడతారు?

జ: చిన్నప్పటినుంచీ పెన్సిల్‌తో బొమ్మలు గీసే అలవాటు, కార్టూన్లు పత్రికల్లో చూసి ఆసక్తి కలిగింది. ఆంధ్రభూమి మాస పత్రికలో నా మొదటి కార్టూన్ వచ్చింది మొదలు అన్ని అంశాలపై గీయడానికే ప్రయత్నిస్తున్నా.

**నందు:** కార్టూన్ ఐడియాలు రావడానికి మీరు అనుసరిస్తున్న విధానం ఏమిటి?




**జ:** ***అబ్జర్వేషన్! నిజ జీవితంలో జరిగే సంఘటనలు విన్నవి... కన్నవి... వాటి ఆధారంగా ఐడియాలు వస్తుంటాయి.***

**ఎ.సుధాకర్:** కార్టూను ఉద్దేశం, పాఠకులకు నవ్వులు పంచడమే, కానీ కొన్ని కార్టూన్లు, నవ్వు రాకపోవడమే కాక ఏడుపు-బాధతో పాటు 'చురకలు-వాతలు' పడుతుంటాయి కదా! ఈ మర్మం ఎంటో?!

**జ:** ***కార్టూనిస్టు మానసిక స్థితిని బట్టి నవరసాల్లో ఏ అంశంపైన అయినా కార్టూన్లు గీసే కార్టూనిస్టులు నవ్విస్తూనే చురకలు వాతలు ఛలోక్తులు- సంధిస్తుంటారేమో అది ఎవరినో టార్గెట్ చేస్తూ అయ్యుంటుంది.***

**రామశర్మ:** ఇప్పటికి కూడా 30దశాబ్దాల పైబడి కార్టూన్లు వేస్తున్న కార్టూనిస్టులే ఇంకా ఈ రంగంలో కొనసాగుతున్నారు. కొత్త వారు చాలా తక్కువమంది మాత్రమే ఈ రంగంలోకి వస్తున్నారు. ఈ పరిస్థితి ఇలానే కొనసాగితే, ఇంకొన్నేళ్ళకి కార్టూన్ ప్రక్రియ పరిస్థితి ఎలా ఉంటుందని మీరనుకుంటున్నారు?

**జ:** ***టీవీలు మొబైల్ ఫోన్లు లేని టైంలో పత్రికలే కాలక్షేపం- గృహిణులు-పిల్లలు-పెద్దలు అందరూ పుస్తక పఠనం చేసేవారు. అందుకే ఆ టైంలో రచయితలు, కవులు, కార్టూనిస్టులు ఎక్కువగా రాయడానికి, గీయడానికి ఇష్టపడేవారు. ఇప్పుడు అంతా వాళ్ల క్రియే టివిటీని ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా చేస్తున్నారు. కాలానుగుణంగా కార్టూను రూపు కూడా మారుతుందేమో?***

**వినోద్:** తెలుగు కార్టూన్ వాసి(క్వాలిటీ) పెరగాలంటే మీరిచ్చే సలహా ఏంటి?

**జ:** ***ఏదో కార్టూన్ గీసాక అదే చాలా బాగుంది అని అనుకోకుండా ఇంకా మంచి వ్యాఖ్యతో అందమైన బొమ్మలతో గీయడానికి నిరంతర సాధన చేస్తూనే వుండాలి.***

**ప్రసాద్ కాజ:** కరోనా నేపథ్యంలో ప్రింటింగ్ మీడియా చాలావరకు అంతరించిపోయాయి. కార్టూన్స్ వేసే పత్రికలు కూడా2,3 మించిలేవు. ఈ పరిస్థితిలో ఫేస్‌బుక్ ఆ లోటు ఎంతవరకు తీరిస్తుందని మీరు భావిస్తున్నారు?


**జ:** ***నిజమే! పత్రికలు మూతపడుతున్న ఈ రోజుల్లో ఫేస్‌బుక్ మంచి ప్లాట్‌ఫామ్... మన కార్టూనిస్టుల కార్టూన్లు ఫేస్‌బుక్ ద్వారానే వైరల్ అవుతున్నాయి.***


**డా॥పూతేటి:** మీరు మీ కార్టూన్స్‌కి టెక్నాలజీ వాడరని అనిపిస్తుంది. మీరు టెక్నాలజీకి విరుద్ధమా?

**జ:** ***కార్టూన్‌ని స్కానింగ్, కలరింగ్‌కి తప్ప టెక్నాలజీని పూర్తి స్థాయిలో వాడను... విరుద్ధమని కాదు... స్వయంగా నా స్వహస్తాలతో గీసింది అచ్చయితే పొందే ఆనందం, తృప్తి వేరు.***

**హరికృష్ణ:** మీకు నచ్చిన నా కార్టూన్ ఏది?

**జ:** ***వర్ధమాన కార్టూనిస్టుగా ఈ రంగానికి మీరు చేస్తున్న సేవ బాగా నచ్చింది.***



**వడ్డేపల్లి వెంకటేష్ :** కార్టూన్లలో లాజిక్కులు ఉండాలంటారా?

జ: ***కార్టూన్ చూసి, క్యాప్షన్ చదివి లాజికల్‌గా ఆలోచింపజేసేదిలా ఉంటే కార్టూన్ బాగుంటుంది (ఒక జోక్‌లా కాకుండా)***

**కామేష్:** కార్టూన్ చిత్రణలో, వ్యక్తుల ముఖ కవళికలు ఎంత ముఖ్యమో, అలాగే వారి భంగిమలు కూడా అంతే ముఖ్యం ఇంతకు ముందు మీ కార్టూన్లలో కేవలం వ్యక్తుల ముఖాలు మాత్రం వేసి కార్టూన్లు వేసేవారు. ఈ ప్రత్యేకతను ఎలా అలవరుచుకున్నారు? ఎందుకు?

జ: ***కార్టూన్లో ముఖ కవళికలు క్లోజప్‌లో గీసి, బాడీని గీయకుండా గీసినవి కొన్ని కార్టూన్లే! మొత్తం కార్టూన్లలో ఓ పదిశాతం మాత్రమే!***

**ఎన్.పి.ఎస్.రావు, న్యూజీలాండు:** ఒక సీనియర్ కార్టూనిస్టుగా మీరు ఒక కార్టూన్ ముఖ్యోద్దేశం ఏదయి వుండాలని నమ్ముతున్నారు? హాస్యం చిందిస్తే చాలా? లేక సమాజానికి సందేశం కూడా వుండాలా?

జ: ***పొలిటికల్ కార్టూనిస్టులు తప్ప మిగతా కార్టూనిస్టులందరి ముఖ్యోద్దేశం హాస్యంగా గీయాలనకుంటేనే బాగుంటుందేమో! ఇంటిల్లీపాది అందరూ కార్టూను చూసి నవ్వుకునే విధంగా ఉంటే మంచిది. హాస్యాన్ని జోడించి సమాజానికి సందేశం ఇచ్చే కార్టూన్లు మరీ మంచివి!***

**పద్మ:** మీరు ఎక్కువగా కార్టున్లపోటీలలో పాల్గొనకపోడానికి కారణం ఏమిటీ?


జ: ***కార్టూన్ల పోటీల్లో ఎక్కువగా పాల్గొనకపోవడానికి ముఖ్య కారణం పని వత్తిడి మాత్రమే! చాలాసార్లు పోటీలో పాల్గొనదానికని కార్టూన్లను గీసి టైంకి పంపని సందర్భాలు చాలా ఉన్నాయి. ఇప్పుడిప్పుడే పని వత్తిడి నుంచి బయటపడి ప్రశాంతంగా కొంత సమయం కార్టూన్లకోసం కేటాయించాలనుకుంటున్నాను.***


**రాము.పి:** మీరు కార్టూనిస్ట్ అయినందుకు బాధపడ్డ... సంతోషించిన సందర్భాలేమైన ఉన్నాయా?


జ: ***సంతోషమే... కార్టూనిస్టుగా గుర్తింపు, ప్రముఖుల పరిచయాలు, ప్రశంసలు... తెలుగు కార్టూనిస్టులలో నేను ఒకన్నయినందుకు గర్విస్తున్న! మధ్యలో గ్యాప్ ఇవ్వకుండా కంటిన్యూగా కార్టూన్లు వేసుంటే ఇంకా బాగా పేరొచ్చేదేమోనని అప్పుడప్పుడు ఫీల్ (చిన్నబాధ!) తప్ప కార్టూనిస్టుగా నేను సంతోషమే!***

***ఈ ఇంటర్వ్యూ కోసం తమ అమూల్యమైన సమయాన్ని వెచ్చించి, ప్రశ్నలు అడిగి, నాపై అభిమానాన్ని ప్రకటించిన కార్టూనిస్టు మిత్రుందరికీ కృతజ్ఞతలు.***


# హార హాసం













# హర హాసం



మూడు ముళ్లు గట్టిగా వేయి నాయనా.. తర్వాత ఆవిడ
విడాకులు గట్రా అడుక్కుండా...
..హరగోపాల్...


..వరుసగా నాలుగైదు తెలుగు సీరియల్స్
చూడు తల్లీ.. నీకే తెలిసి పోతుంది భర్తను
ఎక్కడ తగ్గించాలో.. ఎలా ఒప్పించాలో!
..హరగోపాల్...


..హాయ్ సర్.. అర్జంటు పని మీద
వేరే కంట్రీ కొచ్చాను.. ఒక్క వారం
ఆగి చెయ్యండి..
..హరగోపాల్...


కంగారు పడకు.. మా ఆయనకు కంటి
ఆపరేషనైంది.. అన్ని రోజులూ నేనూ కంటికి
గంతలు కట్టుకొని నా పాతివ్రత్యాన్ని
పాటించాలని.. అంతే..
..హరగోపాల్...


..మా అబ్బాయి మేనేజ్‌మెంట్ కోర్సు చేసి
మాంచి హోదాలో వున్నా.. ఇంట్లో మటుకు
మా కోడలిదే మేనేజ్‌మెంట్ అంతా...
..హరగోపాల్...


..వెళ్లొస్తా..
పిల్లలు జాగ్రత్త!!
కోడి పందేలు
..హరగోపాల్...





**మధ్యాహ్నం... వేడివేడిగా ఉంది వాతావరణం. సమయం మూడు దాటింది. బ్యాంకులో డబ్బు పోయింది. అక్షరాలా కోటి రూపాయలు. అన్నీ రెండువేల రూపాయల నోట్లు, అన్నీ కొత్తవే. అది ప్రభుత్వ రంగ బ్యాంకు.**

**బ్యాంకు మేనేజర్ తలపట్టుక్కూర్చున్నారు తన కేబిన్‌లో.**

**కరెన్సీ ఛెస్ట్ నుండి కోటి రూపాయలు తీసుకువచ్చారు సిబ్బంది. అసిస్టెంట్ మేనేజర్, క్లర్క్ మరియు సబ్‌స్టాఫ్ - రెండు గంటలకి వచ్చి డబ్బు ఉన్న బాక్స్ స్ట్రాంగ్‌రూమ్‌లో పెట్టి భోజనాలకి వెళ్ళారు. తిరిగి వచ్చి చూస్తే... అందులో డబ్బు లేదు. ఏవేవో కాయితాలు ఉన్నాయి. అవన్నీ బ్యాంకుకి సంబంధించిన వోచర్స్, స్టేట్‌మెంట్ కాయితాలు.**

ఇన్‌స్పెక్టర్ కిరణ్మయికి అంతా వివరించారు. ఆమె ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్‌లో చేస్తుంది. ఆమె తెలివైనది....చురుకైనది.




సమయం నాలుగు అయ్యింది. అప్పటికే ఓ అయిదారుగురి కస్టమర్లకు తెలిసి పోయింది బ్యాంకులో డబ్బు పోయిందని.

ఉన్న ఆ నలుగురు కస్టమర్లు వెళ్లిపోయాక గ్రిల్‌కి తాళం వేసారు. సిబ్బంది ఉన్నారు.

స్ట్రాంగ్‌రూమ్‌లోకి అడుగుపెట్టింది కిరణ్మయి.

స్ట్రాంగ్‌రూమ్ పెద్దదిగానే ఉంది. కుడివైపు గోడకి చేర్చి లాకర్లు ఉన్నాయి. స్మాల్, మీడియం, లార్జ్ సైజులు. కొన్ని లాకర్లకి తాళం కప్పలు వేసి ఉన్నాయి. అవి కస్టమర్లు వేసుకున్నవి. వాటిని చూసి కిరణ్మయి చిన్నగా నవ్వుకుంది.

ఇంట్లో భద్రత కరువై విలువైన వస్తువులు, డబ్బు లాంటివి బ్యాంకు లాకర్లకి అద్దె చెల్లించి దాచుకుంటారు. అయినా అభద్రతా భావంతో వాటికి మరలా తాళాలు... ఏంటో మరి...!

స్ట్రాంగ్‌రూమ్‌లో ఎడమవైపు గోడకి ఆన్చి రెండు గోద్రెజ్ బీరువాలు, రెండు సేఫ్‌లు ఉన్నాయి. బీరువాల్లో లోన్ల డాక్యుమెంట్లు, ముఖ్యమైన ఫైల్సు, ఒక సేఫ్‌లో క్యాష్, ఇంకో సేఫ్‌లో కుదువపెట్టుకున్న బంగారు నగలు.

స్ట్రాంగ్‌రూమ్‌లో ఓచోట టేబుల్, కుర్చీ ఉన్నాయి. టేబుల్ మీద ఇనుపరేకుతో చేసిన బాక్స్ వుంది. దానికి తాళం వేసి వుంది.

ప్రస్తుతం ఆ బాక్స్ లోంచే డబ్బు పోయింది. ఎలా!?

సిబ్బంది అంతా వరుసగా నిల్చున్నారు వెనక్కి చేతులు పెట్టి.

వారికెదురుగా మేనేజర్ కుర్చీలో కూర్చున్నాడు.

కిరణ్మయి లాఠీ గాలిలోకి ఊపుతూ- "నిజం చెప్పండి... డబ్బు ఎవరు తీసారు?" అంది.

ఆమె నల్ల కళ్ళద్దాలు పెట్టుకున్నా అంతా స్పష్టంగా కనిపిస్తుంది. అందరి ముఖకవళికలు బాగా గమనిస్తుంది.

"మేము తీయలేదు....మాకు తెలీదు..." అందరూ ముక్తకంఠంతో అన్నారు.

"అయితే ఎలా పోయింది...?" ఆమె చేతులు వెనక్కి పెట్టి నడుస్తుంటే బూట్లు 'టక్ టక్' మని శబ్దం వస్తుంది. అదేదో సినిమాలోని హీరోయిన్ గంభీరంగా నడుస్తున్నట్లుగా వుంది.

'స్టాఫ్ అందరూ మంచి కాండక్ట్ ఉన్నవారే. ప్రోబ్లమేటిక్ కాదు...కామ్ గోయింగ్...' అని మేనేజర్ ద్వారా విన్నది కిరణ్మయి.

"మీరు నిజం చెప్పకపోతే... ముందుగా మిమ్మల్ని అరెస్ట్ చేస్తాను. మీ ఇళ్ళకు వెళ్లి సోదాలు చేస్తాం.... అవసరం అయితే మీ ఫ్యామిలీ మెంబర్స్‌ని అరెస్ట్ చేస్తాం... తర్వాత మీ ఇష్టం... బాగా ఆలోచించుకోండి." అని వార్నింగ్ ఇచ్చింది కిరణ్మయి.

వార్నింగ్ ఇచ్చి సిసి ఫుటేజ్ చూడసాగింది కిరణ్మయి.




క్యాష్‌బాక్స్‌తో సిబ్బంది రావడం, స్ట్రాంగ్ రూమ్‌లో పెట్టడం.... ఇంకా చిన్న చిన్న దృశ్యాలు ఏవీ అనుమానించదగ్గవిగా లేవు. అంతా సవ్యంగానే కనిపిస్తుంది. అందరూ నమ్మకంగానే కనిపిస్తున్నారు.

మరి 'కోటి' ఏమైనట్లు....!?

కిరణ్మయికి అంతు చిక్కడంలేదు. మెదడుకి పదును పెట్టసాగింది. సిబ్బంది కదలికల్ని ఓ కంట కనిపెడుతూనే–

"కరెన్సీ ఛెస్ట్ ఎక్కడుంది...?" అని మేనేజర్‌ని అడిగింది. అతను చెప్పాడు.

"దాని టైమింగ్స్ ఏంటి?"

"సాయంత్రం ఆరు వరకూ నగదు లావాదేవీలు ఉంటాయి... స్టాఫ్ ఎనిమిది వరకూ ఉంటారు."

సమయం అయిదున్నర అయ్యింది.

సెల్ తీసుకుని ఎవరికో ఫోన్ చేసింది.

ఏవేవో మాట్లాడింది కిరణ్మయి.

సమయం నెమ్మదిగా ప్రాకుతున్న కొండ చిలువలా గడుస్తొంది. సిబ్బంది బిక్కమొహాలు వేసుకుని చూస్తున్నారు. వారినే గమనిస్తోంది కిరణ్మయి నల్ల కళ్ళద్దాల్లోంచి. ఇలాంటి కేసు తన కెరీర్‌లో తగలలేదు. చాలా చిత్రంగా వుంది. ఎక్కడా చిన్న క్లూ కూడా దొరకలేదు.

అరగంట తర్వాత కిరణ్మయి సెల్‌కి ఒక వీడియో క్లిప్పింగ్ వచ్చింది.

అది కరెన్సీ ఛెస్ట్ సిసి ఫుటేజి.

అది చూసిన కిరణ్మయి పెదవులపై చిన్న నవ్వు.

"క్యాష్ తీసుకువెళ్ళేటప్పుడు, తీసుకు వచ్చేటప్పుడు సబ్ స్టాఫ్ రోల్ ఏమిటి...?"

"ఓన్లీ క్యాష్‌బాక్స్ కారీయింగ్ కోసమే మేడమ్."

"అయితే మీ సబ్ స్టాఫ్ రవిని పిలవండి."

రవి ఆమె ముందు చేతులు కట్టుకుని నిల్చున్నాడు.

భయంభయంగా చూస్తున్నాడు.

"క్యాష్, బాక్స్‌లో ఎవరు పెట్టారు?"

"నేనే మేడమ్."

"తాళం వేసావా?"

"వేసాను మేడమ్."

మరుక్షణం రవి చెంప ఛెళ్ళుమనిపించింది కిరణ్మయి.

రవికి చుక్కలు కనిపించాయి. కన్నీటి చుక్కలు రాలాయి 'జలజల'మని.

ఊహించని పరిణామానికి స్టాఫ్ అంతా కంగారుపడ్డారు.

✦✦✦

సమయం సాయంత్రం ఆరు దాటింది.

బ్యాంకు కరెన్సీ చెస్ట్‌లో నగదు లావాదేవీలు ముగిసాయి.

కిరణ్మయి చెస్ట్‌లోనికి ప్రవేశించింది.

ఆమెతోపాటు బ్యాంకు సిబ్బంది కూడా వచ్చారు. కిరణ్మయికి టెన్షన్‌గానే వుంది. 'కోటి ఏమైనట్టు?' చాలా చిత్రంగా ఉంది. ఎవరినీ బ్లేమ్ చేయడానికి లేదు.

కరెన్సీ చెస్ట్ అంతా కలియతిరిగింది కిరణ్మయి. విజిటర్స్ గ్యాలరీ దగ్గర ఒక గోడకి చేర్చి ఇనుప రేకులతో తయారు చేసిన పెట్టెలు ఉన్నాయి. పెట్టెలన్నీ ఒకే సైజులో ఉన్నాయి. ఆ పెట్టెలను రెమిటిన్స్ బాక్స్‌లు అంటారు. ఆ బాక్సులు ద్వారానే క్యాష్ తీసుకురావడం, తీసుకువెళ్ళడం చేస్తారు.

కిరణ్మయి ఆ పెట్టెలను ఓపెన్ చేసింది.

అందులో ఒక పెట్టెలో డబ్బులు ఉన్నాయి. పోయాయి అనుకున్న కోటి రూపాయలు ఆ పెట్టెలో దర్శనమిచ్చాయి.

"బ్యాంకు అన్నా బ్యాంకు ఉద్యోగులు అన్నా సమాజంలో మంచి గుర్తింపు ఉంది. అలాంటిది చిన్న పొరపాటు వలన ఇంత మందిని టెన్షన్‌కి గురి చేసింది.

మన అదృష్టం కొద్దీ క్యాష్ ఎక్కడికీ వెళ్ళలేదు.


సబ్‌స్టాఫ్ రవి క్యాష్ ఉన్న బాక్స్‌కి తాళం వేద్దామని జేబులో ఉన్న తాళం కప్ప, తాళం చెవి తీసాడు! ఈలోగా సెల్ మ్రోగింది. తాళం విషయం మరిచి ఫోన్ మాట్లాడుతూ కూర్చున్నాడు.


ఈలోగా స్వీపరు వచ్చి అడ్డదిడ్డంగా పడి వున్న బాక్సులను సరి చేసి గోడవారగా పెట్టాడు.


ఇది ఏదీ గమనించకుండా వేరే బాక్సుకి తాళం వేసి తెచ్చారు. ఇదంతా సిసి కెమెరాలో రికార్డు అయ్యింది.

స్టాఫ్ అంతా కిరణ్మయికి కృతజ్ఞతలు తెలియజేసారు. అందరి మొహాలు ఆనందంతో నిండిపోయాయి.


# హాస్య హాసం













# హారహాసం


..మాంచి హుషారుగా వున్నప్పుడు మీ చిన్నభార్య దగ్గర కెళ్తారు.. బాగా తలపోటుగా వుండి అలసి పోయినట్టు అనిపిస్తే నా దగ్గరకొస్తారు.. నాకు తెల్వేంటి మీకు నా మీదున్న ప్రేమ...
జమీందారు
వీర ప్రతాప సింహ
శృంగారపురంకోట


..వాతావర్ణం చల్లంగా వుందని వేడి వేడిగా ఓ ముద్దెట్టమన్న తప్పయితే చమించు తల్లీ...


..మీరు ప్రతి దానికీ ఇలా రూపాయిల్లో ఎంతా అని లెక్కలేస్తే విదేశాల్లో మనమేం కొనలేం బావా...
DUBAI
MALL
SHOPPE


..డాక్టరుగారు నన్ను రెస్ట్ తీస్కోమన్నారు నువ్వో పదిరోజులు మీ పుట్టింటికెళ్లావంటే ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుంటా...


.. మా ఆయనెంత పెద్ద శాడిస్టంటే రాత్రి పూట గట్టిగా గురక పెడుతూ నన్ను నిద్ర పోకుండా చేస్తున్నాడు పిన్నీ...
STOP


..హలో వదినా.. సరదాగా నేను మా ఆయన్తో వచ్చా.. మేము హెలికాప్టర్ లో తిరుగుతోంది టివిలో కూడా వస్తుంది చూడు..నా నెక్లెస్ బాగుందా...?
వరదలు
మంత్రిగారి

# వెర్రి మాలోకం



పి. ప్రియాంక

*Cartoons: Nagisetty*

**ఉ**ద్యోగ వేటలో ఒక కంపెనీలో కారు డ్రైవర్ ఉద్యోగానికి ఇంటర్వ్యూకు వెళ్ళాడు మాలోకం.

"నేనీ జాబ్ నీకు ఇస్తున్నాను. స్టార్టింగ్ జీతం 2000 రూపాయలు ఇస్తాను. ఓకేనా?"

"స్టార్టింగ్ సాలరీ ఓకే... మరి డ్రైవింగ్‌కి జీతం ఎంత?" అడిగాడు మాలోకం.



సైన్స్ క్లాస్ జరుగుతోంది.

లెక్చరర్ " మాలోకం! 'బేరియం' సింబల్ చెప్పు!" అడిగారు.


"BA"

"మరి సోడియానికి?"

"NA"

"అయితే ఇది చెప్పు... బేరియం ఒక అణువు, సోడియం రెండు అణువులు కలిస్తే ఏం ఏర్పడుతుంది?

"BANANA"






**మా**లోకానికి ఐదవసారి సంతానం కలిగిన సందర్భంగా బర్త్‌సర్టిఫికేట్ వివరాలు రాస్తున్నారు.

తల్లి–ఇండియన్; తండ్రి–ఇండియన్; బిడ్డ–చైనీస్.

"అదేంటీ?... తల్లీదండ్రులు ఇండియన్ అని రాసి బిడ్డ చైనీస్ అని రాస్తున్నారు?" క్లర్క్ ఆశ్చర్యంగా అడిగాడు.

"మీరీ రోజు పేపరు చూడలేదా?... ప్రపంచంలో పుట్టే అయిదో బిడ్డ చైనీస్ అని పేపర్లో వచ్చింది!" అని సీరియస్‌గా చెప్పాడు మాలోకం.



**"నా** ఇద్దరు కొడుకులకు చెరో ఐదు లక్షలు, ముగ్గురమ్మాయిలకు తలా రెండు లక్షలు ఇవ్వాలనుకుంటున్నాను." చెప్పాడు మాలోకం.

"చాలా మంచిది! మరి నీవేం చేయాలనుకొంటున్నావ్?" అన్నాడు రాజేష్.

"ఇహ ఆ డబ్బులు ఎలా సంపాదించాలా అని ఆలోచించాలి అనుకుంటున్నాను." చెప్పాడు మాలోకం.



**ఓ** దేశంలో ఒకచోట ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం మీటింగ్ జరుగుతుంది.

ఒకొక్కరు ఎవరి అభిప్రాయాలు వాళ్ళు చెబుతున్నారు.

"మనం విడిపోతే మన అభివృద్ధి ఎలా జరుగుతుంది?" ఒకతను ప్రశ్నించాడు.

ఒక మేధావి లేచి "మన రాష్ట్రం సాధించగానే అమెరికా మీద దండయాత్ర చేద్దాం! ఎలానూ మనమే ఓడిపోతాం కనుక, మనం యు.ఎస్.ఎ.లో ఓ భాగం అయిపోయి ఆటోమెటిక్‌గ్గా అభివృద్ధి సాధించుకో గలుగుతాం!"

అందరూ హర్షధ్వానాలు చేశారు. మాలోకం మాత్రం మౌనంగా కూర్చున్నాడు.


ఒకడు అడిగాడు "ఏమిటీ నీ సందేహం?"

"మంచి ఐడియానే కానీ, ఒకవేళ మనమే అమెరికాపై విజయంసాధిస్తే... మన పరిస్థితి ఏంటా అని నేను ఆలోచిస్తున్నాను."


**"ను**వ్వు నన్ను మోసం చేసి ఈ రేడియోని అంటకట్టావు."


"లేదు బాబూ! నేను నీకు మంచి రేడియోనే ఇచ్చాను."


"రేడియో మీద 'మేడ్ ఇన్ జపాన్' అని ఉంది. మరి రేడియో ఆన్ చేస్తేమో 'దిస్ ఈజ్ ఆల్ ఇండియా రేడియో' అని వస్తుందేం!" కోపంగా చెప్పాడు మాలోకం.





# హర హాసం



.. ఏం పర్లేదన్నాడు డాక్టర్..
కానీ మాత్త్రర్లు మాత్రం
టైంకి వేసుకొని భావు..
..హరగోపాల్...


జంకు ఫుడ్డు తింటే ఈ అంకుల్లాగ
బండగా అవుతారు.. అందుకే జంకు ఫుడ్డు
తినకూడదు నాన్నా...
STOP
...హరగోపాల్...


నేను రేపట్నుంచి అబద్ధాలాడను
అని నిన్న నీతో చెప్పింది
పచ్చి అబద్ధం
..హరగోపాల్...


లేటెస్ట్ పర్ఫ్యూం వాడుతున్న
డెఫినిట్ గా రంభ.. ఊర్వశి –
రావాల్సిందే స్వామీ...
..హరగోపాల్...


మనమ్మాయిని అల్లుడు గారు
కన్నా.. బుజ్జీ.. బేబీ అని పిలుస్తుంటే
ముచ్చటేస్తుంది.. ఇక నుంచి మీరూ నన్ను
అలాగే పిలవరూ...!!
..హరగోపాల్...


మన పెళ్లయ్యాక
నన్నెలా చూసుకోవాలో
మీకు తెలుసుగా
తెల్సేంటటి.. ముందు
మా అమ్మని అనాథాశ్రమం లో
చేర్పించాలి.. అంతేగా..
..హరగోపాల్...

# వడ్లగింజలో బియ్యపుగింజ



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

**"అతను నా మనసు దొంగతనం చేసాడనేది ఎంత నిజవో... ఎవరిదో పర్సు దొంగతనం చేసాడనేది అంత అబద్ధం నాన్నా... తనే చెప్పాడు. పైగా డిగ్రీ చదివి... ఓ ప్రైవేటు ఉద్యోగం కూడా చేస్తున్నాడు. తనకేం ఖర్మ!?"**

**"నీకు మతి గానీ పోయిందేవిటమ్మా!... నువ్వు గంజాయి మొక్కని చూసి, తులసి మొక్క అని నమ్ముతున్నావ్... పోయి, పోయి ఆ దొంగని నమ్మి, పెళ్ళిచేసుకుని, నీ జీవితాన్ని నువ్వే పొయ్యిలో పడేసుకుంటావా?... అవ్వ! నా సొంత కళ్ళతో చూసాను....**

...తాగి పడిపోయిన ఓ వ్యక్తి జేబులోంచి పర్సు తీసేసాడు... ఈ పెళ్ళి గానీ కుదిరితే, కల్యాణం కాశ్మీర్ జైల్లోనూ, రిసెప్షన్ రాజమండ్రి జైల్లోనూ జరపమంటారు. ఇక అతిథులుగా జేబుదొంగలూ, చైన్ స్నాచర్లూ, ఆకు రౌడీలూ, గుండుతో గూండాలూ వచ్చి తగలడతారు. కట్నంగా ఓ బారాటి బంగారు కత్తి, మెుల్లో పెట్టుకోవడానికి ఓ వెండి చాకూ, అరడజను బ్లేడు కట్టలూ అడుగుతారు. దాంతో నా పరువు మొత్తం పెన్నా నదిలో కలిసిపోతుంది. కనుక, ఇప్పటికైనా తూచ్ అని అతన్ని మరిచిపో. నీకు అన్ని విధాల తగినవాడ్ని, నూతిలో దూకైనా, గోతిలో దిగైనా సరే వెతికి తెస్తాను!" చెప్పాడు శేఖరం.

"నో! నువ్వు అందంలో మహేష్‌బాబు లాంటోడ్ని తెచ్చినా... ఆస్తిలో అంబానీ అంతవాడ్ని తెచ్చినా నేను చేసుకోను. అయితే గీయితే నేను అతనికే శ్రీమతినౌతాను, లేకపోతే కుమారిగానే రాలిపోతాను."

"అయినా... నువ్వంత రాలిపోయి ప్రేమించడానికి గల కారణం?"

"చెప్తాను! ఆ రోజు సోమవారం, అది సాయంత్రం వేళ, సూర్యుడు అస్తమించాడు. నేను సినిమాకి వెళదావని, పసుపు రంగు చుడీదార్ వేసుకుని ఆటో ఎక్కాను. సమయం ఆరు దాటి ఆరున్నొకటి ఆరు సెకండ్లయింది. జగదాంబా థియేటర్ దగ్గర ఆటో దిగాను..." అని ఆమె ఇంకా ఏదో చెప్పేంతలో...


"ఆపు! ఇదేం నవల కాదు... అంత తీరిగ్గా చెప్పడానికి!... కథ కాస్త వేగంగా చెప్పు!" అసహనంగా చేతులు నలుపుకున్నాడు.

"సరే... నేను ఫస్ట్ షో సినిమా చూసి వస్తుంటే, ఓ నలుగురు నా వెంట పడ్డారు. సరే నా అందాన్ని చూసి అలా వస్తున్నారేమో అని కాస్త నెమ్మెదిగా నడిచాను. కానీ నా దగ్గరకి వచ్చీ...వచ్చీ..."

"కొంపదీసి అఘాయిత్యం లాంటిదేవైనా చేసే ప్రయత్నం చేసారా దరిద్రులు!" గుండె పట్టుకున్నాడు.

"నేనూ అలాగే అనుకుని భయపడి చచ్చాను. కానీ అందుకు కాదు, నా మెడలో గొలుసు ఇమ్మని బెదిరించారు... రోల్డ్ గోల్డ్ గొలుసు ఏం చేసుకుంటారూ అని తీసి ఇచ్చేసాను. అది తీసుకున్న వాడు, దాన్ని నేలకేసి కొట్టి, కనీసం నీ చెవులకున్నవయినా బంగార వేనా అంటూ అడిగాడు ఆశగా.

అవీ రోల్డ్ గోల్డే! ఇస్తానుండు అని నేను తీయబోయేంతలో, మాకేం వద్దులే, నువ్వే ఉంచుకో! మా టైమంతా వేస్ట్ చేసావ్... కనీసం డబ్బులైనా ఉన్నాయా అని అడిగాడు ఇంకొకడు నా పర్సు లాక్కో బోతూ..."




"ఆc! ఆ తర్వాత?..." అడిగాడాయన ఆశక్తిగా.

"ఆ నలభై రూపాయలు మాత్రం ఇవ్వనూ! ఇంటికి ఆటోలో వెళ్ళాలని చెప్పాను. దాంతో పొడుగ్గా ఉన్న ఒకడు, ఛీ! పాపిష్టి దానా!... మా టైం అంతా నాశనం చేసావ్! కనీసం ఆ ముక్కుపుడకయినా తీసుకుంటాం... అని నా ముక్కు మీద చేయివేయబోయాడు... అంతే, పొదల్లోంచి ఎలుగుబంటిలా మధు సడెన్‌గా వచ్చి, నా ముక్కు మీద వేయబోయిన చేతిని పట్టుకున్నాడు. ఆ చేతిని అటూ ఇటూ తిప్పి, పర పరా కొరికేసాడు. అది చూసిన మిగతా వాళ్ళు, మనిషే కుక్కలా కరిచేస్తున్నాడు... కుక్క

మనిషీ... కుక్క మనిషీ... అంటూ అరుస్తూ, అంతా భయంతో తలోదిక్కుకీ పారిపోయారు... అలా నేను ఆపదలో ఉన్నానని తెలిసి, అంతమంది ఉన్నా ధైర్యంగా నన్ను రక్షించాడు... అలా నాకు లవ్ ఎట్ ఫస్ట్ ఫైట్ అయింది...

...తర్వాత అతని ఫోన్ నెంబర్ తీసుకుని, ఓ మంచి రోజు చూసుకుని ఐలవ్‌యూ చెప్పాను. మొదట అతను ససేమిరా అన్నా, తర్వాత సర్సరే అన్నాడు." చెప్పిందామె సిగ్గుపడిపోతూ.

"నువ్వు అతని గురించి ఎన్ని చెప్పినా... నేను ఎన్ని విన్నా... ఈ పెళ్ళికి మాత్రం ఒప్పుకోను గాక ఒప్పుకోను! ఇదే ఫైనల్!!" చెప్పాడాయన కరాకండిగా.

"బాగా ఆలోచించావా?... ఇదే నీ ఆఖరి జవాబా నాన్నా?!"

"ఇదేవన్నా కౌన్‌బనేగా కరోడ్‌పతీ అనుకున్నావా?.. అలా గుచ్చి, గుచ్చి అడుగుతున్నావ్! ఔను! ఇదే నా జవాబు... ఏం చేసుకుంటావో చేసుకో పో!" చెప్పాడాయన మొహం చిట్లిస్తూ.

"అయితే ఇటు చూడు, నా చేతిలో ఏం ఉందో, తర్వాత నీ ఇష్టం!" అంటూ గుప్పెట విప్పిందామె.

ఆ చేతివంక చూస్తూనే కాస్త కంగారుపడుతూ...

"ఇదిగో తొందరపడి అంతా తినకు. మళ్ళీ మీ అమ్మ, నీకు పాలల్లో కలిపి ఇవ్వడానికి హార్లిక్స్ లేదూ... వెళ్ళి ఓ పేకెట్ తెమ్మంటుంది."


"డాడీ! సరిగ్గా చూడు... ఇది హార్లిక్స్ పొడి కాదు, బ్లీచింగ్ పౌడర్!" చెప్పిందామె.

"మా అమ్మే... మా తల్లే! నా దగ్గర కూడా మొండి మరకలున్న చొక్కాలున్నాయమ్మా... కొంచెం వాటి మీద కూడా జల్లవూ?" అడిగాడాయన.

"ఇది అందుక్కాదు... నువ్వు ఈ పెళ్ళికి ఒప్పుకోకపోతే, నేను ఈ బ్లీచింగ్ పౌడర్ తినేస్తాను. తర్వాత రెస్ట్ ఇన్ పీస్." చెప్పిందామె.

"అప్పుడు నాకు మిగిలేది, వెక్స్ ఇన్ లైఫ్, కనుక అంత పని చేయకమ్మా! నా మనసుని దుంగ చేసుకుని... ఆ దొంగతో నీ పెళ్ళికి ఒప్పుకుంటున్నాను... అడ్డు తప్పుకుంటున్నాను" చెప్పాడాయన నీరసంగా

"అలా అన్నావ్ బావుంది!..." అని తన



చేతిలో ఉన్న ఆ పొడి తినేస్తూ...

"కంగారు పడకు నాన్న! ఇది హార్లిక్స్!... నిన్ను భయపెట్టడానికే అలా చెప్పాను!" చెప్పిందామె.

ఆ తర్వాత కొద్ది రోజుల్లోనే పెళ్ళి ఏర్పాట్లు పూర్తయిపోయాయి.

పెళ్ళి తంతు మొదలవడానికి ఇంకా కొంత సమయం ఉండడంతో, మేడ మీద కూర్చుని పాటలు వింటున్నాడు శేఖరం.

ఇంతలో మధు, అతని దగ్గరకి వచ్చాడు.


అతన్ని చూస్తూనే భయం భయంగా వెనక్కి జరుగుతూ– "నన్నేం చేయకు! కావాలంటే నా మనీపర్స్ తీసుకో... హనీమూన్ ఖర్చులకుంటాయ్!" అన్నాడాయన వణికిపోతూ.


"అయ్యో! మావయ్యా... అలా కంగారు పడకండి. నిజంగా నేను జేబుదొంగని కాదు! మనం కళ్ళతో చూసేవన్నీ నిజం కాకపోవచ్చు. నా విషయంలోనూ అదే జరిగింది. ఆ బస్టాప్‌లో, సిగరెట్ వెలిగిద్దావని నా దగ్గరున్న లైటర్ తీసాను. కానీ అది పనిచేయలేదు. సిగరెట్ కాల్చేయాలనే తొందరలో... తాగి పడిపోయిన వాడి జేబులోనుండి అగ్గిపెట్టి తీసుకుని... సిగరెట్ వెలిగించాను... తర్వాత మళ్ళీ అతని జేబులోనే దాన్ని పెట్టేసాను. అయితే, జేబులో అగ్గిపెట్టి, పర్సు పక్కపక్కనే ఉండటంతో... ఒక్క అగ్గిపెట్టె మాత్రమే తీసే వీలుపడలేదు. దాంతో ఆ అగ్గిపెట్టితో పాటు పర్సు కూడా తీయాల్సి వచ్చింది... మీరు నేను తీసిన పర్సు చూసారే కానీ, దాని వెనక ఉన్న అగ్గిపెట్టెను గమనించలేదు. అలానే, ఆ పర్సు తిరిగి పెట్టేయడమూ చూడలేదు. దాంతో మీరు నన్ను దొంగనుకున్నారు. అందుకే మీకోసం, సీ.సీ.టీ.వీ. ఫుటేజ్ తెచ్చాను చూడండి." అంటూ తన మొబైల్లో... ఆ రోజు జరిగింది మొత్తం చూపించాడు.


అది చూసాక– "అయామ్ వెరీ సారీ! బాబూ!" అని ఓ క్షణం ఆగి...


"సిగరెట్టు కాల్చడం వలన ఎన్ని ప్రమాదాలు వస్తాయో... ఇప్పటికైనా గ్రహించాలి మీరు!" అంటూ అక్కడినుండి వెళ్ళిపోయాడు శేఖరం.

# హారహాసం





తనదాక వస్తే...
..హరగోపాల్..
జీవితంలో అన్నీ సాధించాం జానకీ.. కానీ విదేశాల్లో వున్న
మన పిల్లల్ని ఓ సారి రమ్మను..చూడాలనుంది..
ఒరేయ్ అబ్బాయిబా ఒక్కసారి వచ్చెళ్లండిరా.. మిమ్మల్ని చూడాలనుంది..
పని వత్తిడి వల్ల రావడం కుదర్దటండీ....
నాలాగే మా నాన్న కూడా ఇలాగే బాధ పడుంటాడు కదా మా నాన్న కూడా ఎన్నో సార్లు నన్ను ఊరికి రమ్మన్నా వెళ్లలేదు..పట్టించుకోలేదు.. తప్పు తెలిసింది.. అమ్మా నాన్న మించిన దైవం లేరు..మా నాన్న ని చూడాలనుంది ఊరెళ్దాం పద జానకీ...
ఏదైనా తన దాకా వస్తే కానీ తెలీదంటారు
..హరగోపాల్..
శుభం

# ఫన్ టానిక్



ఎన్.ఆర్.కె.ఎస్.వి.మూర్తి, హైదరాబాద్

*Cartoons: Nagisetty*



**భార్య:** ఎందుకండీ పనివాడికి మీ టీ షర్ట్ ఇచ్చారు?

**భర్త:** ఐతే ఏంటటా?

**భార్య:** మీరనుకొని వాడి వెనక్కి వెళ్లీ...

**భర్త:** చెప్పవే! వెనకకి వెళ్లి ఏం చేసావు?

**భార్య:** మరి మరి అది అదీ...

**భర్త:** చంపక చెప్పు! చెప్పు... ఏం చేసావు???

**భార్య:** మరేం లేదండి... వెనకకి వెళ్లి అప్పడాల కర్రతో గట్టిగా నెత్తి మీద ఒక్కటిచ్చాను.

**భర్త:** ఓస్ అంతేనా! హమ్మయ్య....




**గిరి–** వెంకీ!...నీ పెళ్ళికి రాలేకపోయాను! మన ఫ్రెండ్స్ చాలామంది చెప్పారు మీ ఆవిడ మిస్ ఇండియాలా అందంగా ఉంటుందంట కదా?

**వెంకి–** ఆ! ఏమందమో ఏమోరా?!

**గిరి–** అదేంట్రా అలా అంటావ్?

**వెంకి–** నేను తన మొహం పెళ్లప్పుడు చూసాను... ఆ తరువాత నుండి ఎప్పుడు చూసినా టమాటో జ్యూస్ తోనో, బియ్యపు పిండి తోనో, సెనగ పిండి ప్యాక్‌తోనో, కళ్ళమీద కీరా ముక్కలతోనో ఉంటుంది... ఇంకే ప్పుడు చూసాను గనక ఆ మొహాన్ని!


**వెంకి–** ఆ!!



**టీచర్ :** పెళ్లి కాని అమ్మాయి కింద నిలబడింది అనే వాక్యాన్ని ఆంగ్లంలో చెప్పు నరేష్?

**నరేష్ :** missunderstanding సార్!!

**టీచర్ :** ఆ!!!!!



**టీచర్ :** ఓ మనిషీ నువ్వెళ్లిపో అనే అర్థం వచ్చే పండు పేరు చెప్పు సునీల్?

**సునీల్ :** Mango (మాన్ గో ) సార్!!



ఒక పల్లెటూరి వ్యక్తి మొట్ట మొదటిసారిగా బస్సు ఎక్కుతాడు.

బస్సులో స్థలం లేకపోవడంతో డ్రైవర్ పక్కన నిలబడతాడు. మొదటిసారి బస్సు ఎక్కడం వల్ల అతనికి అంతా కొత్తగా, వింతగా ఉంటుంది. డ్రైవర్ పక్కన నిల్చున్న ఆ పల్లెటూరి వ్యక్తి డ్రైవర్ చేసే పనులను గమనిస్తుంటాడు.

ఇంతలో భోజనానికి బస్సుని ఒకచోట ఆపుతారు. అందరూ భోజనానికి కిందకి దిగుతారు.

మరి కాసేపటి తరువాత డ్రైవర్ బస్సు ఎక్కి దేనికోసమో వెతుకుతుండడం చూసిన పల్లెటూరి వ్యక్తి– "ఏమిటి బాబయ్య! వెదుకు తున్నారు?" అని అడుగుతాడు.


అప్పుడు డ్రైవర్ గేర్ రాడ్ కనబడటం లేదు అంటాడు.


అప్పుడు పల్లెటూరి వ్యక్తి ఇదేనా అంటూ రాడ్డు డ్రైవర్ చేతికి ఇస్తాడు.


డ్రైవర్ కోపంగా, నీకసలు బుద్ధుందా?... గేర్ రాడ్ లేకుండా బస్సు ఎలా నడుపుతాను అంటూ కేకలేస్తాడు.

వెంటనే పల్లెటూరి వ్యక్తి మరింత కోపంతో– "చాల్చాల్లేవయ్యా... అరుస్తు న్నావు, బస్సు ఎక్కినప్పటినుండి చూస్తు న్నాను... ఆ రాడ్ వంచడానికి నువ్వెంత కష్టపడుతున్నావో అని, అది నీకు అడ్డుగా ఉందేమోనని పోనీలే పాపం కదా అని రాడ్ అడ్డు తీస్తే నా మీదే అరుస్తావా?" అంటూ బస్సు దిగి వెళ్ళిపోతాడు.

# హాస హాసం




## NCCF
### (North Coastalandhra Cartoonists Forum
### ఆధ్వర్యంలో కార్టూన్ల పోటీ మరియు కార్టూన్ల ప్రదర్శన

**శుభకృత్ సంవత్సర ఉగాది సందర్భంగా జాతీయస్థాయి కార్టూన్ పోటీలు NCCF వారు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలో వచ్చిన కార్టూన్లలో అత్యుత్తమమైన పది కార్టూన్లను ఎంపికచేసి ఒక్కోదానికి రూ 500/- చొప్పున నగదు బహుమతి ఇవ్వనున్నారు.**

నిబంధనలు:

- దేశవిదేశాల్లోనున్న తెలుగుకార్టూనిస్టులందరూ పాల్గొన వచ్చును.
- ప్రతీ కార్టూనిస్టు మూడు కార్టూన్ల వరకు పంపవచ్చును.
- A 4 సైజులో 300 dpi లో jpg / jpeg ఫైల్ ఫార్మాట్‌లో కలర్ లోగానీ/ బ్లాక్ అండ్ వైట్ లో గానీ వేసి పంపాలి.
- మీకు నచ్చిన సబ్జెక్టుపై వినూత్నంగా వేసిన నవ్వించే కార్టూన్లను మాత్రమే పంపండి. కేప్షన్ లెస్ కార్టూన్లకు ప్రాధాన్యత ఉంటుంది.
- మీ కార్టూన్లను 20-3-2022 తేదీ లోగా ఈ క్రింది ఈ మెయిల్ కు పంపవలెను.

  nccfvisakhapatnam@gmail.com
- బహుమతి పొందిన పది కార్టూన్లు మే 2022 హాస్యానందం సంచికలో ప్రచురించబడతాయి మరియు బహుమతి ప్రదానం తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం, మే 20న జరుగుతుంది.
- పోటీకి వచ్చిన కార్టూన్లనుంచి బహుమతి పొందినవే కాక, ఇతర మంచి కార్టూన్లు ఎంపికచేసి ఉగాది పర్వదినాన 'కార్టూన్ల ప్రదర్శన' విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

ఇతర వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

టి.ఆర్.బాబు- 94405 61425

లాల్- 9247783307




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె. ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలనుకుంటుంటాడు. ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్ట పడుతుంది ఇందు. అయితే ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే ఇందునిచ్చి పెళ్ళి చేయాలనుకునేందుకు కారణం వంద సంవత్సరాల గతంలోకి వెళ్ళాల్సిందే... అలా వెళ్ళాక...

**ప్రస్తుతం...**

**"అదే సాబ్! బాగా తక్కువకు అడుగుండ్రి."**

**"ఓహ్!... బేరమా?"**

**"ఆ గదే సాబ్! చార్మినార్ గల్లీల ఫలూదా హై. తాగుండ్రి. బిర్యానీ హై, మస్త్ ఖుషీ కర్నా. వహా మక్క మసీద్ హై! దేఖ్నా!"**

**"హైదరబాద్‌లో దేవాలయాలు లేవా?" అడిగాడు సుబ్బారావు.**

**"నాంపల్లి కే గల్లీయోమే సీతారాంబాగ్ మందిర్ హై. కర్మంఘాట్ మే హనుమాన్ టెంపుల్ హై."**

**ఈలోపు ఒక బ్రిటిష్ అధికారి దగ్గరికి ఏదో ఫైల్‌తో... ఒక నిజాం పోలీస్ వస్తుండడంతో రమేష్ మౌనం వహించాడు.**

**రమేష్‌లోనూ, వెంకటేష్‌లోనూ భయాన్ని పసిగట్టారు అప్పన్న, సుబ్బారావులు.**

ఆ నిజాం పోలీస్ వెళ్లిపోయాడు.

అప్పన్న, సుబ్బారావు ఇద్దరూ తమ కంచాలు కడుగుతుంటే... వెంకటేష్ అక్కడికి వచ్చాడు.

ఓసారి అటూ ఇటూ చూసి, చిన్న శబ్దంతో-

"సాబ్! చార్మినార్ దగ్గర కొంచం జాగ్రత్తగా ఉండండి. జేబు దొంగలు ఉంటారు. మీ దగ్గర బ్రిటీషోల్ల నోట్లు ఉన్నాయ్ కదా!అట్లనే తీసుకు పోకండి... ట్యాంక్ బండ్ దగ్గర అటు వైపు, ఇటు వైపు నోట్లు మార్చునే అవకాశం ఉంది. మీ నోట్లు ఇచ్చి, నిజాం రొప్పయి నోట్లు తీసు కోండి... అప్పుడైతే, మీరు సులభంగా బేరం చేయొచ్చు. మీ చేతుల్లో బ్రిటీష్ నోట్లు చూస్తే, వ్యాపారులు అస్సలు రేట్లు తగ్గించరు. నిజాం రాజు, బ్రిటీషోల్లకు కప్పం కడతాడు కదా?

అవన్నీ బ్రిటీష్ నోట్లలో చెల్లిస్తారు. అందుకే, నిజాం రాజుకు, చార్మినార్‌లో ఉండే వ్యాపారస్తులు ఎక్కువ ధరకు బ్రిటీష్ నోట్లు అమ్ముకుంటారు. జాగ్రత్తసాబ్! ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడొద్దు. మీరిద్దరు, మెల్లిగా మాట్లాడుకోండి!" స్వచ్ఛమైన తెలుగులో చెప్పాడు వెంకటేశ్.

అప్పన్న,సుబ్బరావు నోళ్లు వెళ్ళ బెట్టుకొని చూసారు.

"మరి ఇంతకు ముందు... తెలుగులో ఎందుకు మాట్లాడలేదేటి?..." అడిగాడు అప్పన్న.

"రమేష్ ఉన్నడు కదా సాబ్! అధికారులు కూడా తిరుగుతున్నారు...." అనేసి గబగబా అక్కడి నుండి వెళ్ళిపోయాడు వెంకటేశ్.

ఇద్దరు మొహామొహాలు చూసుకున్నారు.

చార్మినార్ గల్లీలలో ఒక సంఘటన జరగబోతోంది అని... వారి జీవితాలు మలుపు తిరగబోతున్నాయని, దాని ప్రభావం 100 ఏళ్ళ తర్వాత కూడా తమ సంతతి వారి పై పడోబోతోందని వారికి తెలీదు.

✦✦✦

హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ట్రైనింగ్ ప్రారంభం అయ్యింది... క్యాంపుకు వచ్చిన వాళ్ళందరూ పోలీస్‌డ్రెస్‌లో, నిలబడి ఉన్నారు. ఆ క్యాంప్ తాలూకు ఆరడుగుల ఎత్తున, బ్రిటీష్ అధికారి, పోలీస్ డ్రెస్‌లో వచ్చి నిలబడి, ఒక చిన్న సైజు స్పీచ్ లాంటిది ఇచ్చాడు. దాని సారాంశం ఏమిటంటే–

"పోలీస్ ఉద్యోగంలో జాయిన్ అయ్యాము కదా అని ఎవరూ రిలాక్స్ అవకూడదు... రాబోయే సవాళ్లను దృష్టిలో పెట్టుకొని, బ్రిటీష్ ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్తకొత్త ట్రైనింగ్ పద్ధతులను కనిపెట్టి మరీ ట్రైనింగ్ ఇస్తూ ఉంటుంది. రాబోయే రోజుల్లో మన్యం ప్రాంతంలో విప్లవాలు చెలరేగే అవకాశం ఉందని బ్రిటీష్ ప్రభుత్వ గూఢచారులు కనిపెట్టారు. అందుకే, దానికి అనుగుణంగా ట్రైనింగ్ ఇవ్వబోతున్నారు. మధ్యలో కొన్ని రోజులు వికారాబాద్ అడవిలోనూ ట్రైనింగ్ ఉంటుంది. ఈసారి అడవిలో కూడా ట్రైనింగ్ ఉంటుంది కాబట్టి... ఆదివారంతో పాటు, శనివారం కూడా సెలవు ఉంటుంది. అవసరం ఐతే, ట్రైనింగ్‌ను మరో వారం పాటు పొడిగించే అవకాశం ఉంది. ట్రైనింగ్ లో ఉన్నంతకాలం, రెట్టింపు జీతం ఇవ్వబడుతుంది. అలాగే, తప్పులు చేస్తే పనిష్మెంట్లు కూడా తీవ్రంగా ఉంటాయి...



అందరూ క్రమశిక్షణతో మెలుగుతూ, ట్రైనింగ్ తీసుకోవాల్సిందిగా ఆజ్ఞాపిస్తున్నాను."

అందరూ ఆ సారాంశాన్ని విన్నారు. ఆ తర్వాత, కాసేపు కవాతు చేయించి... టీ తాగేందుకు విరామాన్ని ఇచ్చారు.

అప్పన్న నాయుడు, సుబ్బారావు ఇద్దరు టీ తాగుతూ... చర్చించుకోసాగారు.

"మన్యం ప్రాంతంలో విప్లవాలు ఎవరు చేస్తారండీ? అక్కడున్నది పాపం రెక్కాడితే డొక్కాడని కూలీలు... నాయకుడు ఎవరైనా వచ్చారా?" అడిగాడు సుబ్బారావు.

"ఏమోనండీ నాకు తెలీదు!" అన్నాడు అప్పన్న నాయుడు.

ఐదు రోజుల ట్రైనింగ్‌లో మూడు రోజులు వికారాబాద్ అడవులకు తీసుకెళ్ళారు.

బాగా అలసిపోయి ఉన్నప్పటికీ... శని, ఆదివారాలు సెలవులు అవడంతో... ఉత్సాహంగా లేచి తయారయ్యి, ఇద్దరు ప్యాంట్ షర్ట్ వేసుకొని, దాని మీద పొడుగాటి నల్లటి కోట్లు వేసుకుని, హ్యాట్లు ధరించారు.


బ్రెడ్డు, బటర్, జాం తిని రోడ్డెక్కారు.

రోడ్డు మీద పదిహేను గుర్రపు బళ్ళు ఉన్నాయి.

"కహా జానా హై సాబ్?..." అడిగాడు ఓ గుర్రపు బగ్గీ మనిషి.

అతను సన్నగా రివటలా ఉన్నాడు.

"మేము చార్మినార్, గోల్కొండ వెళ్లాలి..




వస్తావేటి?..." అన్నాడు అప్పన్న.

"ఆ..చార్మినార్‌కు ఆఠాణా. గోల్కొండాకో బారాణా!" అన్నాడు గుర్రబగ్గీవాడు.

సుబ్బరావు–"ఏక్ మినెట్! హం... హం... బాత్... బాతు కర్కే ఆవూంగా హై..." అనేసి, అప్పన్నను పక్కకు తీసుకెళ్లాడు.

"ఆవ్వూంగా కాదేమోనండీ, ఆయేంగే అనుకుంటాను!" అన్నాడు అప్పన్న.

"ఇప్పుడది ముఖ్యం కాదండీ! మీ స్వచ్ఛమైన తెలుగు వినీ వినగానే...వాడు ధర పెంచేసాడు. మీరు డీల్ చేయకండి. వచ్చీ రాని ఉర్దూలో, నేనే ఏదోలా ఏడుస్తాను." అన్నాడు సుబ్బారావు.

"ఇప్పుడేమైందండీ?" అడిగాడు అప్పన్న కాస్త నొచ్చుకుంటూ.

"చార్మినార్‌కు పావలా, గోల్కొండకు అర్ధ రూపాయి. వీడేమో మీ తెలుగు వినీ వినగానే చార్మినార్‌కు అర్ధరూపాయి, గోల్కొండకు ముప్పావలా అంటున్నాడు!"

"అయ్యో! నా తెలుగు విని కాదండీ... ఏ భాషలో అడిగినా ముందు వీళ్ళు ఇలాగే చెప్తారు. మనం బేరం ఆడాలి. నాకు ఉర్దూ రాకపోవచ్చు, నేనెప్పుడూ హైదరాబాద్ వచ్చి ఉండకపోవచ్చు కానీ నాకు వ్యవహారం తెలుసండీ. అందులోనూ, గుర్రపు బగ్గీ వాళ్ళతో బేరం ఆడడం నాకు మాబాగా తెలుసు!" అన్నాడు అప్పన్న.

"సరే పదండి!" అన్నాడు సుబ్బారావు.

గుర్రపు బగ్గీ అతను, తన గుర్రానికి నీళ్లు తాగిస్తున్నాడు.


"యే భాయ్! చార్మినార్ కో హం పావలా, సారీ సారీ... చారానా దేంగే! గోల్కొండ కో... హం అర్ధరూపాయ్, అబ్బ దాని సిగతరగ, ఏంటది...ఆ...ఆ... ఆఠాణా దేంగే!" అన్నాడు సుబ్బారావు.

"నహీ సాబ్! ఏక్ బార్ గోడే కో దేకో." అని గుర్రాన్ని చూపించాడు.

ఇద్దరు, గుర్రం వంక చూసారు.

"దేకాను... ఐతే?" అన్నాడు సుబ్బారావు.

"షాబ్. ఇదీ ఘోడా, మస్తు కష్టం పడతాది షాబ్. థోడా దేఖ్ కే పీసే దేనా. మీ లెక్క మంచి నౌఖరీ చేశేటోల్లు కూడా ఇట్లా పైసల్



కు యెనకా ముందు ఐతే ఎట్లా షాబ్! ఆంధ్రా సే ఆయా హై ఆప్! ఆంధ్రవాల్లు అంటే ఎట్లుండాలె షాబ్. షంషేర్ లెక్కుండాలె... బేరం వద్దు షాబ్!" అన్నాడతను.

సుబ్బారావు ఒక క్షణం ఆలోచించి–

"ఛలో!" అన్నాడు.

ఇద్దరినీ గుర్రపు బండిలో కూర్చోబెట్టాడు.

"నీ పేరు?"అడిగాడు సుబ్బారావు.

"ఖాదర్ బాషా!" అన్నాడు.

"ఫస్టు యాడికి పోవాలె సాబ్?"

"చార్మినార్!" అన్నాడు సుబ్బారావు.

బాషా గుర్రాన్ని అదిలించాడు–

"ఛల్ చల్ రే బేటా!"

గుర్రం బండి హుసేన్‌సాగర్ వైపుకు సాగింది.

"మొత్తానికి భలే అసాధ్యులండీ రావు గారు!.. నాలుగణాలకు చార్మినార్... అర్ధ రూపాయకు గోల్కొండకు బేరం చేసారు!" అన్నాడు అప్పన్న, మెచ్చుకోలుగా.

సుబ్బారావు మింగలేక, కక్క లేక అన్నట్లు చెప్పాడు– "అబ్బే లేదండీ... అతడు అడిగిన ధరకే ఒప్పుకున్నాను."


"ఆ! ఇదేటండీ?...ఇదేం బేరం? అంత పొడుగు ఉర్దూ మాట్లాడి, మళ్ళీ వాడు చెప్పిన రేటుకే ఒప్పుకున్నారా? ఛీ! ఛీ!! తెలుగు వాడి పరువు తీశారండీ!" అన్నాడు అప్పన్న.


"అయ్యో! తెలుగూఅడి పరువు కాపాడ డానికే ఒప్పుకోవాల్సి వచ్చిందండీ. ఆంధ్రు లంటే సింహాలలాంటి వారు... ఇలా బేరం చేయొచ్చా అన్నాడండీ... అందుకే ఒప్పు కున్నాను."


"మా బాగుందండీ యవ్వారం. ముందు నుండీ మన ఆంధ్రులకు ఇదే సమస్య. ప్రతివాడూ మనల్ని సింహాలు, పులులు అంటూ ఉబ్బేయడం... ఆ ముఖస్తుతికి మనం పడిపోయి, ఉన్నదంతా రాసిచ్చే యడం. అసలు బేరం అంటే ఎలా ఉండాలి? మా విశాఖపట్టణం వారిని చూసి నేర్చు కోవాలి. సిల్క్ చీరలు కొనడానికి, బరంపురం వెళితే... మా బేరం చూసి, దుకాణదారులు డంగై పోతారు," అన్నాడు అప్పన్న.

**(సశేషం)**

# హరహాసం






Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం 2022 సందర్భంగా
# కార్టూన్ పోటీలు



**శ్రీ తలిశెట్టిరామారావు జయంతి మే,20.**
**తెలుగు కార్టూనిస్ట్‌ల దినోత్సవం** సందర్భంగా
డా॥ కె.వి.రమణగారి ఆశీస్సులతో హాస్యానందం నిర్వహిస్తున్న
ఈ కార్టూన్ పోటీలో మన కార్టూనిస్ట్‌లు పాల్గొని
విజయవంతం చేయాలని కోరుతూ...

| | | |
|---|---|---|
| మొదటి బహుమతి | - ₹ 10,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| రెండవ బహుమతి | - ₹ 6,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| మూడవ బహుమతి | - ₹ 4,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| విశిష్ట బహుమతులు (20) | - ₹ 1,000/- | + ప్రశంసా పత్రం |




## బాపురమణ కార్టూన్ పురస్కారం-2022

2021 జనవరి నుండి 2022 జనవరి దాకా ఏ మీడియాలో నైనా మీరు వేసిన కార్టూన్లోంచి మీకు బాగా నచ్చిన కార్టూన్ ఒక్కటంటే ఒక్కటి పంపిస్తే వాటిల్లో ఒక దానికి బాపు రమణ పురస్కారం ఇస్తూ సన్మానించాలని నిర్ణయించాం!

**8000 రూపాయల పురస్కారం**తో పాటు...
ప్రశంసా పత్రం, సత్కారం.

## శేఖర్ అవార్డు- 2022




ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ శేఖర్ పేరిట శేఖర్ అవార్డు 2022 కార్టూన్ పోటీకి **'ఆల్ లైన్స్...'ఆన్‌లైన్'** అనే అంశంతో కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం!

**10,000 రూపాయల పురస్కారం**తో పాటు ప్రశంసాపత్రం, మెమెంటో.




బాపురమణ అకాడమీ,
ఆత్రేయపురం-హైదరాబాద్ వారు
ప్రముఖ కార్టూనిస్ట్
కుమారి రాగతి పండరి
జ్ఞాపకార్థం ఓ మహిళా కార్టూనిస్ట్‌కి
**కుమారి రాగతి పండరి పురస్కారం**
అందజేస్తున్నారు.
వివరాలు హాస్యానందం
మే2022 సంచికలో..

**కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరి తేదీ 2022, 1, ఏప్రియల్**

కార్టూన్లు ఈ కింది మెయిల్‌కి పంపవలెను.
**hasyanandampoteelu@gmail.com**

Hasyanandam March-2022. RNI No. APTEL 08387/01/1/2003-TC


# NPS PROPERTIES

Find the property of your dreams

## OPEN PLOTS, FLATS, VILLAS

## HMDA & DTCP APPROVED LAYOUTS WITH BANK LOANS

- Patancheru
- Sangareddy
- Sankarpally
- Medchal
- Yadadri
- Bhongiri
- Ghatkesar
- Shadnagar
- Maheswram
- Sagar Highway
- Pharma City
- Sri Sailam Highway

**NPS PROPERTIES,**
Plot No- 39, IInd Floor, Flat No- 204, Green Park Avenue,
Behind Chennai Shopping Mall, NH - 44,
Suchitra Circle, Jeedimetla , HYDERABAD - 500067.
Ph: 965225946 email: knr228@gmail.com




Call: 965225946